# విశ్వవాణి సమర్పణ

Vol. 17 - Issue 8 - August 2024 - Rs. 10/-



సువార్త ఎరిగినవారు
ప్రకటించుటకు సిగ్గుపడరు,
ప్రకటించుట వలన అవమానపరచబడరు.

August 2024

# విశ్వవాణి సమర్పణ


**విశ్వవాణి**

1-10-28/247, ఆనందపురం
ఇ.సి.ఐ.యల్ పోస్ట్, కుషాయిగూడ
హైదరాబాద్ - 500 062.
ఫోన్: 040-27125557
Email: samarpan@vishwavani.org
Toll Free No: 1800 270 0333


## ఈ సంచికలో...


02 మెదడుకు మేత
03 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలం నుండి...
07 నెట్‌వర్క్ చైర్మన్
10 డైరెక్టర్‌గారి లేఖ
11 పరిచర్య నివేదికలు
15 ప్రత్యేక సందేశం
21 అడుగు జాడలు
22 స్తుతి ప్రార్థన అంశములు
33 సంఘ పరిచర్యలు



ఈ మాస పత్రిక తెలుగు, తమిళం, మళయాలం, కన్నడ, మరాఠి, గుజరాతి, హింది, ఒడియా, బెంగాలి మరియు ఇంగ్లీషు భాషల్లో ప్రచురించబడుచున్నది. సాలు చందా ₹100/-మాత్రమే.


## మెదడుకు మేత

- ప్రజలు చచ్చినవారై యుండగా యేసు ప్రత్యక్షపరచుకొనెను. వారు సజీవులైన తరువాత యేసును వారే ప్రత్యక్షపరిచారు.
- యేసు తన చేతి వ్రేలితో వ్రాసేవరకు ఆసక్తిగా తిలకించారు. తన వ్రాత ముగిసిన దరిమిల వారు సిగ్గు పడ్డారు.
- పాపము చేసి దాగినచో ఆ పాపము పట్టించును. పశ్చాత్తాపము నొందినచో పరిశుద్ధుడైన దేవుడు క్షమించును.
- పేతురు మేడగదిపైకి వెళ్లేవరకు భయము, భీతి కలిగి ఉన్నాడు. మేడగది అనుభవం తరువాత చెరసాలలో కూడా అద్భుతాలు చేశాడు.
- యోసేపును గుంటలో పడవేయుటకు వెనుకంజ వేయలేదు. కాని, కొంతకాలం తరువాత తన్ను ఎదుర్కొనుటకు సిగ్గుపడ్డారు.
- యేసును రుచి చూసేవరకు సువార్త సేవ యొక్కరుచి ప్రజలకు తెలియదు.



దేవునియందు నిరీక్షణగల పరిచర్య పాలిభాగస్తులకు,

# ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలం నుండి...

దేవునియందు నిరీక్షణగల పరిచర్య పాలిభాగస్తులకు,

'తనయందు నమ్మిక యుంచువారు ఎన్నడు లజ్జింపబడరు' అని వాగ్ధానము చేసిన మార్పు చెందని యేసుక్రీస్తు నామం పేరిట ప్రేమపూర్వక శుభములు.

మీలో చాలా మంది క్రమం తప్పకుండా సమర్పణ్ మాసపత్రికను చదువుతూ నమ్మకంగా పరిచర్య కొరకు ప్రార్థిస్తున్నారు. అంతేకాకుండా పరిచర్య కొరకు దాతృత్వంగా గుప్పిళ్ళు విప్పుతున్నారు. మీ అందరికి నా హృదయాంతరంగములో నుండి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. విశ్వవాణి పరిచర్యలో మీ పాలిభాగమును బట్టి పరిచర్యలో సమృద్ధియైన పంటను చూడగలుగుతున్నాము. భారతావనిలో యేసు అను శక్తికలిగిన నామము బలముగా ప్రకటింపబడుచున్నది. ఆయన వాగ్ధానములను ఘనపరస్తున్న మీరు వర్తమాన భూత భవిష్యత్ కాలములలో ఎన్నడను లజ్జింపబడరు. (యెషయా 54:4; కీర్తనలు 34:5)

**ప్రార్థన జీవితం – జయ జీవితం:** క్రైస్తవులకు ప్రార్థన జీవితం ప్రాముఖ్యమైనది. ప్రార్థన జీవితానికి యేసు ఒక మాదిరిగా ఉన్నారు. ఆయన క్రమముగా ప్రార్థిస్తు తన అనుచరులకు కూడా ప్రార్థన జీవిత ప్రాముఖ్యతను బోధించాడు. ప్రార్థన పాప జీవితం నుండి ఇది మనలను ప్రత్యేకపరుస్తుంది. జీవితంలో ప్రాముఖ్యమైన నిర్ణయాలు తీసికొనుటకు దోహదపడుతుంది. అనుదిన సవాళ్ళను అధిగమించుటకు మరియు విజయము చేకూర్చుటకు ఇదెంతో ఉపయోగపడుతుంది. మనము బలహీనపడిన వేళల్లో ప్రాణము సొమ్మసిల్లుచున్న సమయంలో ప్రార్థన మనలను ఆదరిస్తుంది. ఇతరుల క్షేమం కొరకు విజ్ఞాపనములు చేయుటకు సహాయపడుతుంది. ఇతరుల ముందు ప్రార్థన జీవితం గలవారు ఎన్నడు తలవంచరు. ఇది ఎంతైన సత్యం.



ప్రతి సంవత్సరం జూలై నెల ప్రార్థన మాసముగా విశ్వవాణి పరిచర్య ఆచరించుచున్నది. కేటాయించిన సమయమును బట్టి భారతదేశమంతట ఈ నెలలో ప్రార్థనలు జరుగుచున్నవి. భారతదేశములో ప్రతిరోజు లక్షల మంది విశ్వాసులు రాష్ట్రాల క్షేమం కొరకు ఒకచోట చేరి ఉదయం నాలుగు గంటల నుండి ప్రార్థన చేస్తున్నారు. దేశ క్షేమం కొరకు, సువార్త ప్రకటన కొరకు మరియు విశ్వవాణి దర్శన నెరవేర్పు కొరకు బద్దలైన సంధులలో నిలబడి ప్రార్థిస్తున్నారు. ప్రార్థన మనవులు మమ్మల్ని అడిగి మీరు కూడా ప్రార్థనలో ఏకీభవించండి. ప్రార్థన చేయుట నేర్చుకున్నవారు ఎన్నడు సిగ్గునొందరు.

**నశించినదానిని రక్షించుటకు దేవుడే నడిపించును :** ప్రవచన గ్రంథమైన యోవేలులో బీదరికం, శాపము మరియు కరువు గూర్చి వ్రాయబడివుంది. దేవుని బిడ్డలు అవిశ్వాసులైన వారి మధ్య సిగ్గుపరచబడుటను ఈ గ్రంథములో మనం చదువగలం. హేతువేదనగా వారు దేవుని వాక్యమునకు అవిధేయులై పాపము చేయుటను బట్టియే. మనము ఉపవాసముండి ప్రార్థన చేస్తూ పాపముల విషయమై పశ్చాత్తాపపడినప్పుడు దేవుడు మన దేశమును కాపాడును అను వాగ్ధానమును మనం చూడగలం (యోవేలు 2:15-17; 21-27).

ఆలాగుననే ఆమోసు ప్రవచన గ్రంథం 2వ అధ్యాయాన్ని చదివనట్లయితే, దేవుడు తన ప్రజలకు తీర్పు తీర్చెను. ఎందుకనగా వారు దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేసారు. వ్యభిచారము, అక్రమము, విగ్రహారాధన, దుర్నీతి మరియు దుష్ట కార్యములు చేసారు. మరి ఇంకను, 4వ అధ్యాయం 6 నుండి 11 వచనాల వరకు మనం చదివినట్లయితే, 5 పర్యాయాలు 'మీరు నా తట్టు తిరిగినవారు కారు' అని వ్రాయబడి వుంది. 4:12 వచనముతో ముగించెను "కాబట్టి ఇశ్రాయేలీయులారా, మీయెడల నేనీలాగునే చేయుదును గనుక ఇశ్రాయేలీయులారా, మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడడి."

కావున ప్రియమైనవారులారా! 'ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము.' (2 కొరింథీ 6:2). దేవుడు సకల జనులకు మారుమనస్సు పొందాలని ఆజ్ఞాపిస్తున్నాడు (అపొ.కా. 17:30). తన రెండవ రాకడలో ఆయన రాజుగా వచ్చుచున్నవేళ దేవుని ముందర సిగ్గుపడకుండ నిలబడాలి అనుకుంటే ప్రభువైన యేసుక్రీస్తు రక్తములో శుద్ధీకరించబడాలి. నీవు సిగ్గుపరచబడవు, ఇతరుల ఎదుట తలదించుకొన్న వ్యక్తిగా ఉండవు. నీ బంధకాలు విడిపోతాయి, నీ జీవితము వికసిస్తుంది. నీవు కోల్పోయిన దానిని తిరిగి పొందుకుంటావు. (యెషయా 62:8; ఆమోసు 9:14,15; యోవేలు 2:18-19). హల్లెలూయా!

**అవమానమునకు ప్రతిగా రెట్టింపు ఆశీర్వాదాలు:** సువార్తను ఎరిగి ఇతరులతో పంచుకొనుటకు ఇష్టపడిన విశ్వాసులకు దేవుడు ఇచ్చుచున్న వాగ్ధానము ఏదనగా యెషయా 61:1-7. 9వ వచనం నుండి 11 వచనం వరకు ఈలాగు వ్రాయబడి వుంది. అచట మహా సంతోషము కలుగును. దేశములో రెట్టింపు స్వాస్థ్యము కలిగి ఆత్మ ఉల్లసించును. వారి సంతానము ప్రసిద్ధినొందును, వారి కుటుంబము నీతి వస్త్రముతో కప్పబడును. భూమి మొలకలను మొలిపించును అని ప్రభువగు యెహోవా తెలియజేసెను. దేవుని పరిచర్య కొరకు ప్రార్థించి ధాతృత్వముగా గుప్పిళ్ళు విప్పి పనిలో పాలిభాగస్తులైనవారు ఎన్నడుకూడ సిగ్గుపడరు. నేడు మనము దేవుని యొక్క కనికరము, తన కార్యములను ప్రచురుము చేయ బద్ధులమైయున్నాము. దేవుడు మన జీవితములో చేసిన కార్యములను బట్టి మనము స్తోత్రాలు చెల్లించబద్ధులమైయున్నాము. ఔను, ఆయన కృపాబాహుళ్యమును బట్టి ఇశ్రాయేలీయులకు మహత్కార్యములు చేసెను.(యెషయా 63:7). ఔను, దేవుడు నిశ్చయముగా ఘనపరచును.

**సువార్త పరిచర్యలో - మనిషి చేయి అంత చిన్న మేఘము:** ఏలీయా ప్రవక్త కాలములో మనిషి చేయి అంత చిన్న మేఘము కుండపోత వర్షమును కురిపించినట్లుగా విశ్వవాణి పరిచర్యలో ప్రార్థన ద్వారా గొప్ప ఆత్మల పంటను చూడగలుగుతున్నాము. మేము గొప్ప కార్యాలు చేస్తున్నామని అతిశయించుట లేదు కాని, ప్రభువు కొరకు దీనపరిచర్య చేసినపుడు దేవుడే సమృద్ధియైన ఆత్మల పంటను ఇస్తున్నాడు. దర్శన నెరవేర్పు కొరకు అడుగులు వేస్తు దేవునికే మహిమ చెల్లిస్తున్నాము.

వర్ధమానము, 4737 మంది సేవకుల ద్వారా దేశమందంతట సువార్తను ప్రకటిస్తున్నాము. ఇందులో 2145 కుటుంబాలు మరియు 447 అవివాహితులైన వారు ఉన్నారు. 337 వివిధ తెగల మధ్య 10,500 సువార్త అందని గ్రామాలలో పరిచర్య జరుగుతుంది. 29 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని 222 జిల్లాలకు పరిచర్య విస్తరించియున్నది.

7917 గ్రామాలలో క్రమముగా బైబిలు పఠన తరగతులు, 3310 సువార్త క్షేత్రాల్లో ఆదివారపు ఆరాధనలు జరుగుచుండగా 11,905 మంది నూతన విశ్వాసులు విశ్వాస ఒప్పుకోలునకు

సిద్ధముగా ఉన్నారు. 137 సువార్త కేంద్రాలలో మందిరాలు నిర్మించబడుచున్నవి ప్రార్థించండి. ఈ యేడాది 7000 నూతన గ్రామాలకు 1400 మంది నూతన సేవకుల ద్వారా సువార్త ప్రకటించాలని దర్శన ప్రణాళిక కలిగియున్నాము. దయచేసి మీ అనుదిన ప్రార్థనల్లో జ్ఞాపకము చేసికొనండి.

**తూర్పు మరియు ఈశాన్య పరిచర్యలు :** భారతదేశములోని తూర్పు మరియు ఈశాన్య ప్రాంతములో 2894 గ్రామాలకు స్వజాతి సేవకుల ద్వారా సువార్తను అందిస్తున్నాము. మా యొక్క దర్శన ప్రణాళిక ప్రకారముగా ఒడిషా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అస్సోం, త్రిపుర మరియు మణిపూర్ రాష్ట్రాల్లోని 22,000 గ్రామాలకు సువార్త అందించవలసి ఉన్నది. అంతేకాకుండా మేఘాలయ, మీజోరాం మరియు నాగాలాండ్ సంఘాలతో కలిసి సువార్త అందని ప్రాంతాలకు సువార్త అందించాలని ప్రయాసపడుచున్నాము.



జూన్ 10వ తారీఖు నుండి 18 తారీఖుల వరకు మీజోరాం, మణిపూర్ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వైపు ప్రయాణం చేసి సంఘ నాయకులతో కలవటానికి దేవుడు గొప్ప కృపను ఇచ్చాడు. ప్రకృతి వైపరిత్యాల వల్ల బాధితులైన విశ్వాసులను పరామర్శించి ప్రోత్సహించుటకు దేవుడు కృప నిచ్చెను. అంతేకాకుండ సువార్త వ్యాప్తి కొరకై ఈ రాష్ట్రాలలో అధిక మొత్తము ధనమును సేకరించి సువార్త అందని మారుమూల గ్రామాలకు సేవకులను పంపించాలని గొప్ప దర్శనము కలిగియున్నాము. విశ్వవాణి పరిచర్యలు కూడా సంఘవిస్తరణ కొరకు బాధ్యత కలిగియున్నది.

**దక్షిణ, మధ్య మరియు పశ్చిమ భారత పరిచర్యలు :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలల్లోని 3350 గ్రామాలలో పరిచర్య జరుగుతుంది. మన దర్శనం ప్రకారంగా 32 వేల గ్రామాలకు సువార్త అందించవలసియున్నది. ప్రస్తుతం 693 సంఘాలలో 45,766 మంది నూతన విశ్వాసులు నూతన విశ్వాసమును స్వీకరించి ఈ మందిరాలలో ప్రభువును ఆరాధిస్తున్నారు. 2142 బైబిలు పఠన కేంద్రాలలో విశ్వాసులు క్రమమైన పద్ధతిలో దేవుని వాక్యమును నేర్చుకొని ఆధ్యాత్మికముగా ఎదుగుతున్నారు.



ఆంధ్రప్రదేశ్ మన్యం జిల్లా లోని పుల్లమానుగూడ మరియు పొడ్డిశ గ్రామాలలో జూన్ 22, 23 తారీఖులలో జరిగిన మందిర ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అదే రోజు సాయంకాలం అబ్రహాంనగర్ నిర్వహించిన రాత్రి కూడికలో వాక్యపరిచర్య చేసాను. తమిళనాడు కోవిళ్‌పట్టిలోని నెహెమ్యా ప్రార్థన గుంపువారు ఈ మందిరాలను నిర్వహించారు. శ్రీ.యస్.జయపాల్ గారి కుటుంబానికి మా కృతజ్ఞతలు. విశ్వవాణి పరిచర్యలను మీ అనుదిన ప్రార్థనల్లో జ్ఞాపకం చేసికొనండి.

**దర్శన విస్తరణలో దక్షిణ భారతం యొక్క పాత్ర :** తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని విశ్వాసులు మరియు సంఘాలు బాధ్యత తీసికొని విశ్వవాణి పరిచర్యను ప్రోత్సహించుటలో 66% పరిచర్య

ముందుకు కొనసాగుచున్నది. అందును బట్టి సంతోషిస్తున్నాము. సంఘపెద్దలు, విశ్వాసులు, పరిచర్య పాలిభాగస్తులు, స్వచ్ఛంద నాయకులు, ప్రార్థన గుంపు నాయకులు, పనోన్నతి సేవకులు మరియు పాలన సిబ్బందినకు మా ప్రత్యేక కృతజ్ఞతలు. దేవుడు వారిని బలముగా ఆశీర్వదించునుగాక!

వందల సంవత్సరాల క్రితం దక్షిణ భారతదేశములో విత్తబడిన దేవుని వాక్యమునకు ఫలితముగా నేడు పంటను కోస్తున్నాము. మేము అధికముగా పొందుకొని, సంపూర్తిగా దీవించబడుతున్నాము. ప్రపంచమంతటికి దీవెనకరముగా ఉండుటకుగల కారణము సమర్పణ కలిగిన పరిచర్యయే. ప్రార్థించి పనిచేస్తు నూతనతరం విశ్వాసులకు దీవెనకరంగా ఉన్నందుకు మా కృతజ్ఞతలు. మీ యొక్క అనుదిన ప్రార్థనలు, ఆర్థిక సహాయము పరిచర్యలో స్వచ్ఛంద సహాయము వలననే గురిని త్వరగా చేరుకోగలుగుతున్నాము. ఈ విషయాన్ని దీనమనస్సుతో మీకు వివరిస్తున్నాము. సువార్త అందని మారుమూల గ్రామాలకు సువార్త అందించబడునట్లు దయచేసి సువార్త విరాళ పెట్టెలను తీసికొనండి మరియు ప్రతినెల గ్రామ దత్తుగా ₹4,000/- అందించండి. అంతేకాకుండ, దాతృత్వమైన విరాళములు పరిచర్యకు ఇవ్వండి. ఇతరులకు కూడా పరిచర్యను గూర్చి తెలియజేసి పరిచర్యను ప్రోత్సహించండి.



**బోర్డు మరియు వార్షిక సర్వసభ్య సమావేశాలు:** హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో తేది 12.7.2024న విశ్వవాణి వార్షిక కార్యనిర్వాహణ సర్వసభ్య సమావేశము నిర్వహించబడినది. గత ఆర్థిక సంవత్సర మరియు వార్షిక పరిచర్య నివేదికలు దేవుని మహిమార్థమై బోర్డు సభ్యులకు సమర్పించడమైనది. లావాదేవీలు మరియు జమాఖర్చుల నివేదికలు ఆమోదించబడినవి. పరిచర్యకు విలువైన సలహాలను సభ్యులు అందించారు. కమిటీ సభ్యులు ప్రార్థన మరియు పరిచర్య మూల్యాంకనము చేసారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ₹110 కోట్లు ఆదాయ వ్యయపట్టిక వేయడమైనది. బోర్డు సభ్యులకు, కమిటీ సభ్యులకు, విశ్వవాణి నెట్‌వర్క్ ఛైర్మన్ సెల్వరాజ్ అన్నగారికి, ప్రధాన కార్యాలయ సిబ్బందికి, కార్యనిర్వాహణ కార్యాలయ సిబ్బందికి మరియు పరిచర్యలోని 9 ప్రధాన విభాగ నాయకులకు కృతజ్ఞతలు.

**స్వేచ్ఛ, అభివృద్ధి మరియు ఆరోగ్యం:** తేది 15.8.2024న భారతదేశం కృతజ్ఞతానందముతో 77వ వార్షిక స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనుచున్నది. భారతదేశ స్వాతంత్రము కొరకు ప్రయాసపడిన జాతీయ నాయకులను మనం జ్ఞాపకం చేసికొందాం. జాతీ, కుల, భాష, సంస్కృతి, ప్రాంతీయ మరియు మత భేదము లేకుండా ఐక్యతతో దేశ పురోభివృద్ధి కొరకు అందరం పనిచేద్దాం. భారతదేశ జెండా అత్యున్నతమైన ఎత్తులో రెపరెపలాడిద్దాం. ప్రార్థన ద్వారా మన దేశ నాయకులను ఎత్తిపడుదాం. **"మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు, నిందకు ప్రతిగా తాము పొందిన భాగమునకు కర్తలగుదురు నిత్యానందము వారికి కలుగును." (యెషయా 61:7).**

పరిచర్యలో మీ సహోదరుడు,

**రెవ.డా. డబ్ల్యూ. విల్సన్ జ్ఞానకుమార్,** చెన్నై

# హృదయాలోచనలు

క్రీస్తునందు ప్రియాతి ప్రియమైన సహోదరి సహోదరులకు,
తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపాసమాధానములు మీకు కలుగునుగాక!

దేవుడు అద్భుతకరముగా విశ్వవాణి పరిచర్యను ముందుకు నడిపిస్తున్నాడు. దేవుని యొక్క ప్రత్యేకమైన నడిపింపును బట్టి తన ప్రణాళికలను అమలుపరచ గలుగుతున్నాము. పరిచర్యలో అనుదినము కొలవశక్యముకాని అద్భుతములను మరియు సూచక క్రియలను చవిచూస్తున్నాము. “మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. వారికి బాప్తిస్మమిచ్చి మీకు ఆజ్ఞాపించిన సంగతులను వారికి బోధించుడి” అను యేసు ప్రభువువారి యొక్క గొప్ప ఆజ్ఞను పరిపూర్ణము చేయుటకు మనం పూనుకొన్నప్పుడు, పరలోకమందును భూమిమీదను సర్వాధికారము ఇయ్యబడుతుంది మరియు ‘ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను’ అను అభయము పొందుకుంటాము.

గత సంచికలో హిమాలయ ప్రాంత పరిచర్యలు తొలినాళ్లలో ఎలా ప్రారంభించబడినదో మీరు చదువుతూ వచ్చారు. ఈ సంచికలో ప్రాముఖ్యంగా ఈశాన్య భారతంలోని పశ్చిమబెంగాల్, సిక్కిం మరియు అస్సోం రాష్ట్ర పరిచర్యలను గూర్చి తెలిసికొనబోతున్నారు. ఈ ప్రాంతానికి నేపాలి భాష మాట్లాడే రెవ.ప్రకాష్ ఛత్రీ ప్రాంతీయ సమన్వయ కర్తగా ఉన్నారు. బెంగాల్ వాయువ్య ప్రాంతము, సిక్కిం మరియు అస్సోం రాష్ట్రాలకు సమన్వయ కర్తలుగా రెవ.జేమ్స్ లూసై, రెవ. మనోజ్ ప్రధాన్, రెవ. అజయ్ రబ్బా ఉన్నారు.

**సువార్త క్షేత్రములో ఫలాలు:** నేపాలి, బోడో, రాజ్‌బంగ్షి, సంతాలి, ఒరావన్, ముండారి, సిక్కిమీస్, లెప్చా, భుటియా, అస్సామీస్ మరియు బెంగాలి తెగల మధ్య ప్రజలు రూపాంతర పరచబడుటకు 124 సువార్త కేంద్రాలను ఆధారము చేసికొని 650 గ్రామాలలో పరిచర్య కొనసాగుచున్నది. ఆధ్యాత్మికముగాను నైతికముగాను ప్రజలు ఎదుగుటకు 135 బైబిలు పఠన తరగతులు ఎంతో మేలుకరముగా ఉన్నాయి. ఇప్పటి వరకు 135 ఆరాధన కేంద్రాలు మనకుండగా, 65 స్థలాలలో రమ్యమైన మందిరాలు దేవుడు తన మహిమార్థమై మనకు దయచేసియున్నాడు. గత ఆర్థిక సంవత్సరములో దేవుని మహాకృపను బట్టి 6 మందిరాలు ప్రతిష్ఠించబడినవి. క్రీస్తు నందు నూతన విశ్వాసము స్వీకరించిన 5073 మంది విశ్వాసులతో కలిపి మొత్తం 6605 మంది ప్రతి ఆదివారము సమకూడి ప్రభువును ఆరాధిస్తున్నారు. దేవునికి మహిమ కలుగునుగాక!

**నేనున్నాను, నన్ను పంపుము:** సంపూర్ణకాల పరిచర్య కొరకు స్వజనులకు సువార్త అందించుటకై సమర్పణ కలిగిన యవ్వనస్తులు అస్సోం –50 మంది, సిక్కిం – 23 మంది మరియు సిలిగురి – 30 మంది మొత్తం 103 మంది యవ్వనస్తులు పరిచర్యకు సిద్ధమౌతున్నారు. వీరికి శిక్షణ ఇచ్చి సువార్త క్షేత్రాలకు పంపించుటకు మీ ప్రార్థన మరియు ఆర్థిక సహాయం అవసరం.

ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా నూతన జీవం పొందుకున్న విశ్వాసులు అదే అనుభవంతో గ్రామస్తులకు కూడా సువార్త చెప్పాలి. గ్రామంలోని సంఘము ప్రక్క గ్రామాలలో కూడా సువార్త

ప్రకటించి సంఘాలు స్థాపించాలి. యేసుక్రీస్తు ద్వారా రూపాంతరపరచబడిన గ్రామాలు సువార్త ద్వారా ప్రక్క గ్రామాలకు దీవెనగా ఉండాలి. సత్ఫలితముగా ఒక లక్ష గ్రామాలకు మనం సువార్త అందించగలం. ఈ దర్శనముతో ప్రతి విశ్వాసి మిషనెరీ భారము పొందుకొని క్రీస్తు ప్రేమను ప్రకటించాలి. ఈ ప్రణాళిక దేవుడనుగ్రహించినది. ఆయన కృప ద్వారా దీనిని పరిపూర్ణం చేయాలి.

**ప్రజా సంక్షేమ పరిచర్యలు:** పరిచర్య యొక్క బాధ్యతాయుతమైన కార్యక్రమాల ద్వారా ప్రజలు సామాజికముగాను, ఆధ్యాత్మికముగాను, భౌతికముగాను దీవించబడుతారు. రెండు సువార్త క్షేత్రాలలో కుట్టు తరగతులు, పిల్లలకు సాయంకాల విద్య కేంద్రాలు నడిపించబడుచున్నవి. మటిగర నందు చిన్నారుల సంక్షేమ కేంద్రము మరియు గయగంగ నందు చేతివృత్తి పనులు నిర్వహించబడుచున్నవి. గ్రామీణ విశ్వాసులకు ఈ పథకాలు ఎంతో లబ్ధి చేకూర్చుతున్నవి. తద్వారా భారతదేశములో మంచి పౌరులును, చురుకైన పనివారిని సిద్ధపరచుటకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయి. దేవునికి స్తోత్రము.

మన దర్శనం ప్రకారంగా అస్సోంలోని 4500 గ్రామాలు, సిలిగురిలోని 2000 గ్రామాలు, సిక్కింలోని 200 గ్రామాలు సువార్త ద్వారా రూపాంతరం చెందాలి. 2030 నాటికి ఈ ప్రాంత సువార్తీకరణకై 1340 మంది సేవకులు అవసరం. కనుక ప్రార్థించి ఆర్థిక సహాయము అందించే దాతలు అవసరం. సువార్త పరిచర్య పట్ల దేవుడు శ్రద్ధకలిగియున్నాడు. మీరు కూడా ఇందులో పాలిభాగస్తులు కావాలని నా ఆశ.

జియోరముని గ్రామపరిచర్య కొరకు దేవుని నడిపింపును బట్టి దేవునికి స్తోత్రము కలుగునుగాక! ఈ గ్రామము బాంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్నది. ఛోటాపట్టమరి క్షేత్రము దీనికి సమీపములో ఉన్నది. ఇక్కడ మనకు ఒక రమ్యమైన మందిరము ఉన్నది. జియోరాముని గ్రామములో మందిరము నిర్మించుటకు స్థలము కొనుగోలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాము. అయితే, వ్యతిరేక శక్తుల ప్రభావము వలన పని ఆగిపోయినది. నలుగురు యవ్వనస్తులు ద్విచక్ర వాహనము మీద వచ్చి విశ్వాసులను బెదిరించి నిర్మాణ పనులను ఆపివేసారు. అయితే సేవకుడు మరియు విశ్వాసులు నిరీక్షణ కోల్పోలేదు. ప్రార్థనలో ఎత్తిపడుతూ విశ్వాసముతో ప్రభువుని అడిగారు. మందిరము నిర్మాణపనులు కొనసాగిస్తునప్పుడు ఆ యవ్వనస్తులే మరలా వచ్చి కూల్చేసారు. విశ్వాసులు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసారు. ఆ యవ్వనస్తులకు జరిమాన విధించి బంధించడమైనది. ఈ హేతువు చేత నిర్మాణ పనులు ఆగిపోయినవి. దేవుని యొక్క చొరవ కొరకు ప్రార్థించాము.

నిర్మాణపనులు ఆగిపోయినప్పటికిని విశ్వాసులు ప్రార్థన కొనసాగిస్తూనే ఉన్నారు. అకస్మాత్తుగా నిర్మాణము ఆపిన నలుగురిలో ఒకరైన అరుణ్‌దాస్ విశ్వాసులను పిలిచి ‘మీ నిర్మాణ పనులను కొనసాగించండి మేము ఈ పనికి అడ్డుపడము’ అని చెప్పెను. వీరికి హఠాత్తుగా ఈలాంటి మార్పు ఎలా వచ్చింది అని ఆశ్చర్యపోయాము. ఒకరోజు అరుణ్‌దాస్ నిద్రిస్తుండగా ఒక ప్రకాశమానమైన వెలుగుతో తన గది నిండినది. ఒక వ్యక్తిని ఆ వెలుగులో చూచెను. ‘ఈ పని మీరు ఆపటానికి వీలులేదు’ అని ఆ వ్యక్తి అరుణ్‌దాస్‌తో చెప్పెను. ‘ఔను, ఈ స్వరము ప్రభువైన యేసుక్రీస్తుదే’ అని ఎరిగిన అరుణ్‌దాస్ వ్యతిరేకతలను ప్రక్కన బెట్టి అవకాశల కొరకు ద్వారము తెరిచెను. ఈ మందిరము నిర్మించబడి దేవుని మహిమార్థమై ప్రతిష్ఠించబడినది. దేవునికి స్తోత్రము కలుగునుగాక!

పశ్చిమబెంగాల్ హిమాలయ ప్రాంతములోని డార్జిలింగ్ ఒక పర్యాటక కేంద్రం. ఇచ్చట మనకు ఒక బాడుగ కార్యాలయం ఉన్నది. ఒక చిన్న స్థలమును అక్కడ మేము గుర్తించాము. 5 చతురస్రం స్థలం అనగా 1360 చదరపు అడుగుల స్థలములో ప్రార్థన సహాయ కేంద్రం మరియు శిక్షణ కేంద్రం నిర్మించాలని ప్రణాళిక కలిగియున్నాం. ఒక చతురస్రం స్థలం ₹3.50 లక్షలు అవుతుంది. ఈస్థలము కొనుగోలు చేయడానికి మనకు మొత్తం ₹17.5 లక్షలు అవసరం. దేవుని సేవకుల యొక్క కర్తవ్యం ఏదనగా పరిచర్య అవసరతలను భారము కలిగిన విశ్వాసులతో పంచుకొనండి. దేవుని అక్కరలు తీర్చబడుటకు తన బిడ్డలముగా మనం బాధ్యత తీసికోవాలి. ప్రార్థించి ఈ ప్రత్యేక పనిలో పాలిభాగస్తులు కండి! మీ ప్రార్థనలు, ఆర్థిక విరాళములు మరియు పరిచర్యల చొరవను బట్టి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. దేవుని కృప మీకు తోడైయుండునుగాక!

దేవుని పరిచర్యలో

**పి. సెల్వరాజ్,** నెట్‌వర్క్ ఛైర్మన్, విశ్వవాణి.

"వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి, ప్రభువు వారికి సహకారుడైయుండి, వెనువెంట జరుగువచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను." మార్కు 16:20

**విశ్వవాణి ఆదివారం**

**తేది 11.8.2024**

దయచేసి మన తెలుగు విశ్వాసులు అన్ని సంఘాలలో విశ్వవాణి ఆదివారము ఆచరించి దేవుడు నేటితరములో బహు బలముగా వాడుకొనుచున్న ఈ పరిచర్య నిమిత్తము, భారతదేశ రక్షణ మరియు సేవకుల భద్రత కొరకు తప్పక ప్రార్థించండి. వివరాలకు విశ్వవాణి పోషక సిబ్బంది మరియు విశ్వవాణి ప్రతినిధులను సంప్రదించండి.

## నల్లగొండ జిల్లా పరిచర్య నివేదిక



ప్రభువైన యేసుక్రీస్తు శుభనామములో విశ్వవాణి పరిచర్య నిమిత్తం ప్రార్థిస్తూ, ఆత్మల రక్షణ కొరకై ప్రతినెల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న మీ అందరికీ శుభములు తెలియజేస్తున్నాము.తేది 23.6.2024న వేములపల్లి సెంటినరీ బాప్టిస్టు చర్చివారు విశ్వవాణి ఆదివారాన్ని ఆచరించి పరిచర్య కొరకు ప్రార్థించి ఆర్థిక సహాయాన్ని అందించారు. సంఘమునకు మా కృతజ్ఞతలు. తేది 17.07.2024న విశ్వవాణి దర్శన కూడికకు హాజరై పరిచర్య కొరకై ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రియ పరిచర్య పోషకులందరికి ప్రత్యేక వందనములు తెలియజేస్తున్నాము. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా, సూర్యాపేట జిల్లా, భువనగిరి యాదాద్రి జిల్లా, రామన్నపేట, కోదాడ అభివృద్ధి కొరకై ప్రియ సహోదరుడు జె.ఎస్. జెస్సిమార్టిన్ గారు తన కుటుంబం మరియు మథర్‌తెరిసా హైస్కూల్ రామన్నపేట పక్షముగా -1,00,000/-లను ఇచ్చి సహకరించారు. ఈ కుటుంబం కొరకు ప్రార్థించండి. ఆగస్టు నెలలో జరుగబోయే విశ్వవాణి ఆదివారములు మరియు బహిరంగ సువార్త కూడికలు కొరకు దయతో ప్రార్థించండి. **–సహో. కె. శ్రీధర్,** నల్లగొండ – సెల్. 9701508711

# డైరెక్టర్ గారి లేఖ

ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమున విశ్వవాణి పరిచర్య పోషకులకు వందనాలు.

దేవుని మహాకృపవలన మీరందరు బహు క్షేమంగా ఉన్నారని విశ్వసిస్తు మీ కొరకు అనునిత్యము ప్రార్థిస్తున్నాము. మీరును మా కొరకు ప్రతిరోజు పరిచర్య కొరకు అనుదినము విజ్ఞాపన చేస్తున్నందులకు కృతజ్ఞతలు. దేవుడు మిమ్మలను సమృద్ధిగా దీవించునుగాక!

తేది 11 ఆగస్టు 2024న దయచేసి మీ మందిరాలలో విశ్వవాణి ఆదివారముగా పరిగణించి భారతదేశ సేవ కొరకు మరియు సేవకుల కొరకు తప్పక ప్రార్థించండి. గత అనేక సంవత్సరాలుగా సంఘాల సమైక్య విజ్ఞాపన ఎంతో ప్రోత్సాహకరముగా ఉన్నది. సేవకులు సమర్పించుకొని త్యాగపూరితముగా మనందరి పక్షముగా మారుమూల గ్రామాలలో సువార్త ప్రకటిస్తున్నారు, వారి ప్రయాస మన ప్రార్థన దేవుని కృప గొప్ప కార్యాలకు కారణమౌతుంది. మనకు తెలిసిన విధంగా ప్రస్తుత దినాలలో సువార్త ప్రకటించడం అంత సులువుకాదు. లూకా సువార్త 10:3లో తోడేళ్ళ మధ్యకు పంపినట్లు నేను (ప్రభువు) మిమ్మును పంపిస్తున్నాను అని సెలవిచ్చాడు. ఈ లోకం అనాధికాదు, మనము ఈ లోక సంబంధులం కాదు, లోకం మనలను ద్వేషించుటకంటె ముందుగా లోక రక్షకుడైన యేసుక్రీస్తుని నిరాకరించింది. ఆయన లోకపాపములు మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్మమిచ్చాడు. ఆయన తన స్వకీయుల వద్దకు వచ్చాడు వారే ఆయనను చేరదీయలేదు. కావున మనము పట్టుదలతో మానక మొఱ్ఱపెట్టాలి, ప్రభువు సన్నిధిలో మోకరించి ప్రార్థించాలి. దేవుడు తన చిత్తానుసారముగా సంఘమును తన సాధనముగా అభిషేకించాడు. సంఘము మరియు సంఘస్తులు దేవుని ప్రతినిధులుగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. కావున తేది 11.8.2024న విశ్వవాణి ఆదివారముగా పరిగణించి దయచేసి సంఘము మన భారతదేశము కొరకు, సంఘపెద్దల కొరకు మరియు విశ్వవాణి పరిచర్య కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్మలను సమృద్ధిగా దీవించునుగాక!

రాష్ట్ర కూడికల అనంతరం మీరందరు ఆంధ్రప్రదేశ్‌లోని 8000 గ్రామాల కొరకు, తెలంగాణలోని 5000 గ్రామాల కొరకు గురి కలిగి పట్టుదలతో ప్రార్థించవలసిన అవశ్యకతను అందరికి తెలియబడినదని నమ్ముతున్నాము. 2030 నాటికి భారతదేశంలో ఒక లక్ష గ్రామాలకు సువార్త చేరాలి ఇది దేవుడు మనకు అనుగ్రహించిన భారం మరియు భాగ్యం. అందరం కలిసి ప్రయాసపడాలి, మన వంతు సహకారాన్ని హృదయపూర్వంగా అందించాలి. మనతరములో అందరు దేవున్ని అంగీకరించునట్లు ప్రార్థించుదాం.

విశ్వవాణి పరిచర్యల ద్వారా జరుగుతున్న సేవ కొరకు, సేవకుల కొరకు, యాజమాన్యం కొరకు దయతో జ్ఞాపకం చేసుకొనండి. దేవుడు సమృద్ధిగా మిమ్మలను మీ కుటుంబాన్ని దీవించునుగాక!

**"ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను" 3 యోహాను 1:2**

క్రీస్తు పరిచారకుడు మీ సహోదరుడు,

**రెవ.డా.యం.అగస్టీన్**

# ఉత్తర ఆంధ్ర పరిచర్యలు

మన ప్రభువైన యేసుక్రీస్తు వారి యొక్క పుణ్య నామమున మా ప్రియులందరికి వందనాలు. దేవుని మహాకృపను బట్టి గత నెల పరిచర్యలో మరియు అనేక విషయాల్లో బలంగా ముందుకు నడిపించబడ్డాము.

**నూతన మందిర ప్రతిష్ట:** గత నెలలో దేవుని కృపను బట్టి 5 గ్రామాల్లో నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమాలు జరిగినవి. తమిళనాడు రాష్ట్ర విశ్వాసులు ద్వారా పుల్లమానుగూడ, పోడిశ గ్రామాల్లో, విశాఖ ప్రాంత విశ్వాసుల సహకారంతో పెదరవ్యాం గ్రామంలో, ఆధోని ప్రాంత విశ్వాసులు సహకారంతో సిగడపవలస గ్రామంలో, నరసాపురం ప్రాంత విశ్వాసుల సహకారంతో పాంద్రసింగి అనే గ్రామంలో నూతన మందిరాలు నిర్మించబడ్డాయి. వీరందరికిని మరియు వీరిని నడిపించిన మా పనోన్నతి సేవకులకు మా హృదయపూర్వక వందనాలు.

**మూడు నెలల పరిచర్య సమీక్ష సమావేశము:** జూలై 3వ తారీఖున విశ్వవాణి నెట్‌వర్క్ చైర్మన్ అయిన ప్రియులు సెల్వరాజ్ అన్నగారు విశాఖ ప్రాంత పనోన్నతి సేవకులతో మూడు నెలల పరిచర్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. వాక్యము మరియు తన అనుభవాల ద్వారా అన్నగారు మమ్ముల్ని పరిచర్య కొరకు ఎంతో ప్రోత్సహించారు. భవిష్యత్ పరిచర్య అవసరాల నిమిత్తం విశాఖపట్నంలో రానున్న 3 నెలల్లో వెయ్యి మందికి కానుక పెట్టెలను అందించాలని ప్రార్థించి, చేరుకోవాలని ప్రయత్నిస్తున్నాము. కావున విశాఖనగర పరిచర్య పోషకులైన మీకు ముఖ్య విన్నపము దయచేసి మీకు తెలిసిన కుటుంబాలను పరిచర్యకు పరిచయం చేసి ఈ పనిలో మీ సహకారం అందించగలరని మనవి చేస్తున్నాము. రానున్న ఆగస్టు నెల రెండవ ఆదివారాన్ని అనగా తేది 11.8.2024న విశ్వవాణి ఆదివారంగా పరిగణించి, పరిచర్య కొరకు ప్రార్థించవలసిందిగా ఉత్తరాంధ్ర రాష్ట్రంలో ఉన్న సంఘాలకు, సంఘ కాపరులకు మరియు సంఘ కార్యవర్గాలకు మేము మనవి చేస్తున్నాము. దేవుడు మీకు నిత్యము తోడుగా ఉండును గాక.

**-రెవ. కె. పారయ్యనాయుడు,** స్టేట్ కో ఆర్డినేటర్, విశాఖపట్నం - 9492615289

## పరలోక పిలుపు



శ్రీ కాగాన రాములు గారు

**విజయనగరం జిల్లా రామభద్రాపురం గ్రామానికి చెందిన శ్రీ కాగాన రాములు (68సం.లు), శ్రీమతి సన్యాసమ్మ గార్లు 2008 సంవత్సరమున విశ్వవాణి సేవకుని ద్వారా ప్రభువైన యేసుక్రీస్తుని స్వరక్షకునిగా అంగీకరించారు, నమ్మకమైన విశ్వాసులుగా సంఘములో ఎదుగుచున్నారు. తమ ఏకైక కుమారుడు సహో.కె.ప్రసాద్‌ను పరిచర్యకు సమర్పించారు. తను హైదరాబాద్‌లో ఉంటూ మీడియా విభాగములో గురుతరమైన బాధ్యతను కలిగియున్నారు. శ్రీ. రాములుగారు తన అనారోగ్య పరిస్థితులను బట్టి తేది 02.07.2024న ప్రభువు పిలుపు నందుకొని మహిమలో ప్రవేశించారు. తండ్రి అకామ మరణ సమయంలో సహో.ప్రసాద్ పరిచర్య నిమిత్తం సుదూర ప్రాంతములో ఉన్నారు. తండ్రి ఇక లేడని తెలిసికొని దుఃఖసాగరములో మునిగి తండ్రి చివరి చూపు కొరకు వచ్చి కుమారునిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడు. ఈ కుటుంబము బహు దుఃఖములో ఉన్నారు. తల్లి సన్యాసమ్మ మరియు సహో.కె. ప్రసాద్ కుటుంబము ఆదరణ కొరకు ప్రార్థించండి. -విశ్వవాణి కుటుంబం**

# తూర్పు ఆంధ్ర పరిచర్యలు

ప్రభువును ప్రియ రక్షకుడైన యేసుక్రీస్తు నామములో విశ్వవాణి పోషకులకు, సహకారులకు మరియు ప్రార్థన పరులకు తూర్పు ఆంధ్రరాష్ట్ర పరిచర్య పక్షంగా హృదయపూర్వక శుభములు.

**విశ్వవాణి ఆదివారములు:** దేవుని మహాకృపను బట్టి గత జూన్ నెల 23వ తారీఖున రాజమండ్రి గాంధీనగర్‌లో అంతియొకయ ప్రార్థన మందిరంలో విశ్వవాణి ఆదివారం నిర్వహించడానికి దేవుడు కృపచూపినాడు. ఈ సందర్భంగా విశ్వాసులు సువార్త పరిచర్య నిమిత్తమై ₹15,000/-లను కానుకగా సమర్పించారు. అవకాశమిచ్చిన స్థానిక సంఘకాపరి పాస్టర్ ధనరాజ్‌గారికి మరియు సంఘ కమిటీ వారికి మా ప్రత్యేక వందనాలు. జూన్ 30వ తారీఖున సహో.ఎస్.పండు ఆధ్వర్యంలో సఖినేటిపల్లి సెంటినరీ ఎఫిపన్యా లూథరన్ చర్చిలో విశ్వవాణి ఆదివారాన్ని నిర్వహించుటకు అవకాశం దొరికెను. ఈ సంఘం నుండి ₹35,200/-లను పరిచర్యకు సమర్పించారు. ఐదుగురు విశ్వాసులు కానుక పెట్టెల ద్వారా సహకరించడానికి తీర్మానించుకున్నారు. గ్రామ దత్తతకై ₹500/-లను ఇచ్చి సహకరించిన స్థానిక సంఘకాపరి రెవ.బి.పీటర్‌సన్ గారికి మరియు సంఘపెద్దలకు మా హృదయపూర్వక వందనాలు. జూలై 7వ తారీఖున సహో.ఎస్.శ్రీహర్ష ఆధ్వర్యంలో తుణుకు ప్రాంతానికి చెందిన జి.డి.ఎం చర్చిలో విశ్వవాణి ఆదివారాన్ని నిర్వహించుటకు ప్రభువు సహాయం చేసారు. ఈ సంఘం ద్వారా పరిచర్యకు ₹8,750/-లను కానుకగా అందించారు మరియు 10 మంది కానుక పెట్టెలు ద్వారా సహకరిస్తామని ముందుకు వచ్చారు. అవకాశం ఇచ్చిన సంఘ పెద్దలకు మరియు సి.హెచ్ జయకరరావు గారికి మా ప్రత్యేక వందనాలు. జూలై 14 తారీఖున సామర్లకోటలో బేతేలు చాపల్ చర్చినందు విశ్వవాణి ఆదివారాన్ని నిర్వహించుటకు దేవుడు సహాయం చేసాడు, ఈ సంఘం ద్వారా పరిచర్యకు ₹7,360/-లను సహాయంగా అందించారు మరియు 13 మంది విశ్వాసులు కానుక పెట్టెల ద్వారా సహకరిస్తామని తీర్మాణం చేసుకున్నారు. సహకరించిన స్థానిక సంఘకాపరి జాన్‌స్టీఫెన్ గారికి మరియ సంఘపెద్దలకు మా ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నాము.

**పదవీ విరమణ శుభాకాంక్షలు:** రాజమండ్రి ప్రాంతానికి చెందిన సహో.దాసి పీటర్సన్ గారు 34 సం.లు సైన్స్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా జి.ఎర్రపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో తేది 30.06.2024న పదవీవిరమణ చేసారు. వీరు విశ్వవాణి పరిచర్యలో అనేక సంవత్సరాలు స్వచ్ఛంద సేవకులుగా తమ ధనాన్ని, సమయాన్ని వెచ్చించి పరిచర్యను ప్రోత్సహిస్తున్నారు. విశ్వవాణి పరిచర్య పక్షంగా వీరికి హృదయపూర్వక శుభాకాంక్షలు. వీరి కుటుంబము ద్వారా ప్రతినెల ₹8,000/-లు పరిచర్యకు సహాయం అందుతున్నది. కావున వీరి భార్య శ్రీమతి కమల గారు(ఎం.ఇ.ఓ) కొరకు, కుమార్తె కుటుంబం కొరకు మరియు కుమారుడు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.



సహో.దాసి పీటర్సన్ గారు

అంతర్వేదిపాలెం సఖినేటిపల్లి మండలంలో ఇంజేటి మేరికుమారి గారు ఉపాధ్యాయురాలిగా పనిచేసి తేది 30.06.2024న పదవీవిరమణ చేసారు. వీరు కూడా అనేక సంవత్సరాలుగా

విశ్వవాణి పరిచర్యను ఆర్థికంగా సహకరిస్తూ నిత్యం ప్రార్థిస్తున్నారు. వీరికి విశ్వవాణి పరిచర్య పక్షంగా శుభాకాంక్షలు.

రాజమండ్రిలో శిక్షణా కేంద్రం మరియు కార్యాలయ నిర్మాణం కొరకు ప్రార్థించండి- దేవుని మహాకృపను బట్టి తూర్పు ఆంధ్రరాష్ట్ర పరిచర్య పక్షంగా కొండారెడ్డి, కోయ, కోదు మరియు కొండదొర మొదలైన అనాగరిక సేవకులకు తర్ఫీదునిచ్చుటకై స్థానిక రాజమండ్రి రాజోలు గ్రామ సమీపంలో నూతన శిక్షణా కేంద్రాన్ని నిర్మించుటకు దేవుని సంకల్పం చొప్పున విశ్వవాణి నాయకులచే నిర్ణయించబడినది. తేది 27.08.2024న ఈ ప్రాంతంలో నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆశిస్తున్నాము, దయతో ప్రార్థించి ప్రభువు మిమ్ములను ప్రేరేపించిన కొలది ఆర్థికంగా సహకరించగలరని మనవి చేస్తున్నాము.

**పరిచర్య నిమిత్తమై అందించిన సహాయాలు:** 1. కాకినాడకు చెందిన సహో.మేరె శ్రీనివాసరావు మోక పద్మగారి కుటుంబ పక్షంగా పరిచర్యకు ₹50,000/-లను ఇచ్చియున్నారు. 2. కాకినాడకు చెందిన సహోదరి. జి.రత్నకుమారి (రిటైర్డ్‌బ్యాంక్ ఆఫీసర్)గారు ₹30,000/-లను పరిచర్య కొరకు ఇచ్చియున్నారు. 3. రాజమండ్రి పట్టణ వాస్తవ్యులు సహో.ఎం.కె. ప్రసాద్ (ఎం.ఆర్.ఓ)గారు రాజమండ్రి రాష్ట్ర పరిచర్య కార్యాలయ నిర్మాణం కొరకు ₹30,000/-లను ఇచ్చియున్నారు. భీమవరం పట్టణం నుండి ప్రియ తల్లిగారు శ్రీమతి.నక్కా హన్నా యునైసీ గారి జ్ఞాపకార్థం బైబిళ్ల కొరకు ₹10,000/-లను మరియు రాజమండ్రిలో సేవకుల శిక్షణ కేంద్రం నిర్మాణం కొరకు ₹5,000/-లను ఇచ్చియున్నారు. ప్రభువు వీరి కుటుంబాలను బహుగా దీవించును గాక.

**-రెవ.టి.రవి,** స్టేట్ కో-ఆర్డినేటర్, తూర్పు ఆంధ్రప్రదేశ్ - 8897756026

# మందిర ప్రతిష్ఠ




**ప్రభువునందు అత్యంత ప్రియులైన విశ్వవాణి పరిచర్య పోషకులకు యేసుక్రీస్తు శుభనామంలో వందనములు. విశ్వవాణి పరిచర్యలో మీ ప్రార్థన ఆర్థిక సహాయము ఎంతో గొప్పదని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను. మారుమూల గ్రామాల్లో నిర్మించబడుతున్న మందిరాలు, జరుగుచున్న బాప్తిస్మ కార్యక్రమాలు ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. గత మాసం 28.6.20024న విజయనగరం జిల్లా పెదరవ్వం గ్రామంలో చక్కని మందిరం నిర్మించి ప్రతిష్ఠించడం జరిగింది. విశాఖపట్నం గాజువాకకు చెందిన శ్రీమతి కొండేటి సావిత్రమ్మగారి తాత అమ్మమ్మ కీ.శే.శ్రీ. లక్ష్మి నారాయణ, శ్రీమతి సరస్వతమ్మ గార్ల జ్ఞాపకార్థంగా ఈ చక్కని మందిరాన్ని నిర్మించారు. ప్రియతల్లి శ్రీమతి సావిత్రమ్మగారు విశాఖపట్నంలో విశ్వవాణి రాష్ట్ర కార్యాలయాన్ని నిర్మించినపుడు కూడా అధిక మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. గత అనేక సంవత్సరాలుగా ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రతినెల ₹4,000/- అందిస్తున్నారు. అంత మాత్రమే కాకుండా పరిచర్యలో ఏ అవసరత ఉన్నా తన వంతు సహకారాన్ని అందిస్తున్న ప్రియతల్లికి విశ్వవాణి కుటుంబ పక్షంగా హృదయపూర్వక వందనములు. శ్రీమతి సావిత్రమ్మగారు వారి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వారి కుటుంబాల కొరకు ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాము.**

**-సహో. లిమ్మల జీవన్ దాస్,** ఏరియా కో-ఆర్డినేటర్, విశాఖపట్నం -9866236342

# దక్షిణ ఆంధ్ర పరిచర్యలు

విశ్వవాణి పోషకులకు, శ్రేయోభిలాషులకు యేసు ప్రభువు నామములో వందనాలు.మే నెల 10,11 తారీఖుల్లో కర్నూలు ప్రాంతములోని పంచలింగాల ఎ.బి.ఎం తెలుగు బాప్టిస్ట్ సంఘకాపరి రెవ.వై. నేతాజిపాల్ గారు, సంఘపెద్దలు, యౌవ్వనస్తులు మరియు సంఘస్తుల ఆధ్వర్యంలో దోర్నాల సమీపంలోని చెంచు ప్రాంతమైన నందిగూడెంలో చిన్నపిల్లల కూడికను నిర్వహించడమైనది. సుమారు 400 మంది పిల్లలు హాజరై ఆటలు, పాటలు, బైబిలు కథలు మరియు కంఠత వాక్యాలు నేర్చుకొని ప్రభువును స్తుతించారు. ఈ కార్యక్రమంలో సహో.సి.హెచ్. విజయ్‌కుమార్, రెవ.కె. సువర్ణరాజు, జె.మనోహర్, రెవ.ఆవులన్న మరియు సహో.ఆనంద్ గార్లు పాల్గొన్నారు. విశ్వవాణి పరిచర్య పక్షంగా పంచలింగాల సంఘానికి నిండు వందనాలు.



జూన్ 30వ తారీఖున కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన శ్రీమతి.నిరీక్షణగారు విజయనగరం జిల్లాలోని సిడగాంవలస అనే గదబ తెగ ప్రజల మధ్య మందిర నిర్మాణానికి ₹4,00,000/-లను అందజేసారు, ప్రతిష్ట కార్యక్రమంలో వారు వారి కుటుంబ సభ్యులు మరియు ఆదోని ప్రాంత పనోన్నతి సేవకులు సహో.పి.నరేష్‌బాబు గార్లు పాల్గొని ప్రభువును మహిమపరచారు. వీరికి ప్రత్యేకమైన వందనాలు తెలియజేస్తున్నాము.

జూలై 9వ తారీఖున అనంతపూర్ పట్టణంలోని అనంత టౌన్‌షిప్ నందు విశ్వవాణి దక్షిణ ఆంధ్రరాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించడమైనది. హైదరాబాద్ విశ్వవాణి ప్రధాన కార్యాలయం నుండి సహో.వి.శ్యామ్‌సన్ హెరాల్డ్ గారు, రెవ.డా.జి. విజయ్‌కుమార్ గారు ప్రారంభించారు. ఈ ప్రాంత పనోన్నతి సిబ్బంది మరియు పరిచర్య నాయకులు పాల్గొన్నారు, మరియు 9,10 తారీఖుల్లో కె.ఆర్.ఎమ్ శిక్షణ తరగతులను రాయదుర్గం ప్రాంత సేవకులకు గుమ్మగడ్డ విశ్వవాణి ప్రార్థన మందిరంలో నిర్వహించడమైనది. ములకలచెరువు ప్రాంత పరిచర్యలో ఆరుగురు నూతనంగా ప్రభువును తమ స్వరక్షకునిగా అంగీకరించారు.



**గమనిక:-** సహో.ఇ.కుమార్‌గారు, అనంతపురం ప్రమోషనల్ విభాగం నుండి పదనపల్లి ప్రమోషనల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ విషయాన్ని గమనించి పరిచర్యకు సహకరించగలరు.

**-రెవ.యన్. నాగేంద్రుడు,** స్టేట్ కో-ఆర్డినేటర్, దక్షిణ ఆంధ్రప్రదేశ్ - 9440707462

## పరలోక ప్రయాణం



తిరుపతి వాస్తవ్యులు శ్రీమతి.కె.రూతు స్వర్ణలతగారు గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవాణి పరిచర్యను ప్రేమించి వారి దాతృత్వమైన కానుకలు ఇచ్చి పరిచర్యను ప్రోత్సహించారు. వారు తేది 24.06.2024న ప్రభువునందు నిద్రించినారు. వీరు విడిచి వెళ్లిన తన భర్త భక్తశేఖర్‌గారి కొరకు, కుమారులు చైత్యదీప్, ఆల్‌ఫ్రెడ్ సందీప్‌ల ఆదరణ మరియు వారి వివాహాలు కొరకు ప్రార్థించండి. **- సహో. విద్యాసాగర్,** తిరుపతి, సెల్. 7288019929

ప్రత్యేక సందేశం:

# సువార్త ఎరిగినవారు ప్రకటించుటకు సిగ్గుపడరు, ప్రకటించుట వలన అవమానపరచబడరు.

-సహో. ఎన్. ఎమిల్ జెబాసింగ్

ప్రియులారా, యేసు అంటే ఎవరో తెలుసా? ఇది మొదటి ప్రశ్న. యేసును గూర్చి తెలిసికొనుటకు మేధస్సుతో పనిలేదు. ఇది హృదయమునకు సంబంధించినది. భార్యభర్తల గూర్చి మనం ఒకసారి ఆలోచిస్తే ఒకరిని ఒకరు అర్థంచేసికొనుట మేధస్సు వలన కాదు. ఇది హృదయమునకు సంబంధించిన మాటలవలనే సాధ్యం. హృదయము ఒకరినొకరు ఎరిగినపుడు ఇరువురి మధ్య ప్రేమ ఉప్పొంగుతుంది. వారిరువురు ఒక్కమైలు నడవడమే కాదు ఎలాంటి సందేహము లేకుండా ఎన్నో మైళ్లు నడుస్తారు. “యోహాను కుమారుడవైన సీమోనూ, వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?” యోహాను సువార్త 21వ అధ్యాయం 15,16,17 వచనాల్లో హృదయానికి సంబంధించిన పదాలు కనబడుచున్నవి. యేసుక్రీస్తు మీద మనకు మనఃపూర్వకమైన ప్రేమ ఉంటే యేసయ్య పట్ల ఆ ప్రేమ అమితముగా ఉప్పొంగుతుంది. ప్రభువైన యేసుతో అటువంటి ప్రేమానుబంధము కలిగినవారు పరిమితి లేకుండ ప్రేమించి, తన పాదసేవ చేస్తారు. వారు యేసుతో నిత్యం సంభాషిస్తారు. స్తుతి ఆరాధన నిత్యం చెల్లిస్తారు. సమయము అనుకూలించిన, ప్రతికూలించిన యేసును ప్రకటించుటకు ఇష్టపడతారు. ఏ ఒక్కరు కూడా యేసు నామం విశ్వసించకుండా విడిచిపెట్టబడ కూడదనే హృదయ వాంఛ కలిగియుంటారు. ఎవ్వరు కూడా నిత్యం జీవం కోల్పోకూడదని భావిస్తారు. హేతువు ఏదనగా, వారి ప్రేమ హృదయమునకు సంబంధించినది. వారు మరణమునకు సిద్ధముగా ఉన్నవారిని విడుదల చేసే వారౌతారు. చంపబడుటకు సన్నద్ధులైన వారిని కాపాడే పాత్రికేయులుగా ఉంటారు.

ప్రియులారా, యేసును ప్రత్యక్షపరచుటకు సిగ్గుపడేవారు ఎవరు? వ్యక్తిగత జీవితములో యేసు పాద సన్నిధిలో సమయం గడపనివారే. యేసును గూర్చి ప్రకటించలేకపోయేవారు ఎవరు? నేను పాపిని అని తరచుగా బాధనొందేవారే. ప్రభువైన యేసుక్రీస్తు ప్రశస్త రక్తములో శుద్ధీకరించబడిన మనమంతా బిగ్గరగా, గంభీర స్వరములతో యేసును గూర్చి ప్రకటించాలి. పూర్ణహృదయముతో ఎవరు యేసును ప్రేమిస్తున్నారు? పాపములు క్షమించబడినవనే నిశ్చయతగలవారే. వారు సిగ్గునొందరు. యేసు నుండి వారు పొందుకున్న దీవెనలు వారు మరచిపోరు. “ నీ నీతిని నా హృదయములోనుంచుకొని నేను ఊరకుండలేను. నీ సత్యమును నీ రక్షణను నేను వెల్లడి చేసియున్నాను. నీ కృపను నీ సత్యమును మహాసమాజమునకు తెలుపక నేను వాటికి మరుగు చేయలేదు” (కీర్తనలు 40:10). – ప్రభువైన యేసును పొందుకున్నవారు ఊరకనే ఉండరు. వారి నోటిమాట ఎంతో శీఘ్రముగా ఉంటుంది. ప్రతి దానికి అబద్ధములాడే ఈ లోకములో ప్రజలు సత్యాన్ని ఎట్లు తెలుసుకొనకుండ ఉంటారు? సత్యమైయున్న వ్యక్తిని ఎట్లు ప్రేమించకుండ ఉంటారు? నిజంగానే యేసును ఒప్పుకొనుటకు సిగ్గుపడతారు.

- లోకసంబంధమైన పాటలు పాడుటకు లోకస్తులు సిగ్గుపడరు. యేసునకు స్తుతిగీతములు పాడుటకు నూతన కీర్తన నోటిలో ఉన్నవారు ఎలా సిగ్గుపరచబడతారు?
- ప్రజలకు, కొన్నింటికి, మోకరించుటకు సిగ్గుపడని ప్రజలు, ప్రజలందరి కొరకు ప్రాణం పెట్టిన వాణ్ణి, యేసునొద్దకు ఆహ్వానించి తన ముందర మోకరించుటకు ఎలా సిగ్గుపడతారు?
- పరుగులు పెట్టే మానవ స్వరము వినుటకు సిగ్గుపడని ప్రజలు దీనిని మానవ స్వరము కాదు గాని దేవుని స్వరమని గుర్తించాలి.
- ప్రతి దుకాణములో భయము కలిగించు కథలు, ఫోటోలు మనస్సుకు బాధకలిగించే విషయాలతో వ్రాయబడిన పుస్తకాలను విక్రయించుటకు ప్రజలు సిగ్గుపడుటలేదు. విశ్వాసులు ఇంటింటికి, వీధి వీధికి సంచుల్లో మోసుకొని వెళ్లి హృదయపరివర్తన కలిగించు పరిశుద్ధ బైబిలు మోయుటకు ఎందుకంత సిగ్గుపడతారు?
- దాగోను నమస్కరించుటకు ప్రజలు సిగ్గుపడలేదు తలకింద తరచుగా పడుతుంటే దానిని మరలా నిలబెట్టి నమస్కరించారు, సిలువ మ్రానుపై తలవాల్చి ప్రజలందరి కొరకు రక్షణ కొరకు జీవాన్నిచ్చి మూడవనాడు పునరుత్థానుడైన యేసును గూర్చి ప్రకటించుటకు మనుష్యులు ఎందుకు సిగ్గుపడుతున్నారు?
- అపొస్తులుడైన పౌలు చెప్పిన "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను" (రోమా 1:16) అను మాట విన్నారా?
- వ్యర్థమైన వాటితో కొట్టుకుపోతున్న ఈ లోకములో సత్యమును గూర్చి ప్రకటించిన వారిని ఏకీభవిస్తున్నారా?
- "నీ నీతిని నీ రక్షణను నా నోరు దినమెల్ల వివరించును అవి నాకు ఎన్నశక్యముకావు" (కీర్తనలు 71:15) అని చెప్పే లక్షల కొలది విశ్వాసులతో నీవు సమ్మతిస్తావా?

సువార్తికుడు అవసరతలో ఉన్నప్పుడు ఒనేసిఫోరును గూర్చి పౌలు " నా సంకెళ్లను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి" (2 తిమోతి 1:16,17) అని వ్రాసిన విధముగా భయము, సిగ్గుపడక సహాయము చేసే విశ్వాసుల్లో నీవు ఒకడవా? ఔను అని మీరు చెప్పుటకు ఇష్టపడినట్లయితే ఒక్క విషయం మీతో పంచుకొంటాను. నీవు సిగ్గుపరచబడవు. ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించుటకు పిలువబడిన దేవుని ప్రజలు మీరు కారా? "నా జనులు ఇక నెన్నటికిని సిగ్గునొందరు" (యోవేలు 2:26). వారి జీవితములో అనేక కుటుంబ వ్యక్తిగత ఆర్థిక సమస్యలు ఉండియుండవచ్చును కాని వారు సిగ్గుపరచబడలేదు. ఈ లోకములో పాపము, హింస మితిమీరిపోయి ఉన్నాయి. నీవు దాని విషయమై సిగ్గుపడక, పరిశుద్ధుని గూర్చి ప్రకటించినపుడు నీవు సిగ్గుపరచబడవు. గాఢాంధకార లోయలో నీవు సంచరించినను, లోకమును ఒకానొక దినమున వీరు విడిచినను సిగ్గుపరచబడవు. ఒకనొక దినమున రాజాధిరాజు వచ్చినప్పుడు అనగా, రెండవ మారు ప్రభువైన యేసుక్రీస్తు వచ్చినప్పుడు వారు సిగ్గుపరచబడరు (మార్కు 8:38). ప్రియులారా! నేడు నీవు ఈలోకములో జీవించియుండగానే దేవుని నామం హెచ్చిస్తు తను గూర్చి లోకములో ప్రకటిస్తే పరలోకములో నీ పేరు గంభీరముగా ఉచ్ఛరించబడును. అక్కడ నీవు

సిగ్గుపరచబడవు. మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును (మత్తయి 10:22). అపొస్తులుడైన పౌలు ప్రభువైన యేసుక్రీస్తు సువార్త ఎలాంటి సిగ్గు బిడియం లేకుండ అగ్రిప రాజు ముందు ప్రకటించెను. ఆలాగుననే మీరు కూడా ఎలాంటి వారికి భయపడక, సిగ్గుపడక సువార్త బోధించుడి. కీర్తనలు 119:46లో రాజైన దావీదు "సిగ్గుపడక రాజుల యెదుట నీ శాసనములను గూర్చి నేను మాటలాడెదను" అన్నాడు. గనుక యేసును గూర్చి ప్రకటించుడి. రక్షింపబడిన వారందరు సంఘములో క్రమముగా చేర్చబడతారు. చెరువులన్ని యొర్ధానుగా మార్చబడతాయి. మీ వలన జీవ గ్రంథములో అనేక పేర్లు లిఖించబడతాయి. పరలోకములో దేవదూతల సమక్షంలో కరతాళ ధ్వనులు, ఆనంద హేళ వినబడును.

ప్రియ సహోదరి, సహోదరుడా, సువార్త ప్రకటించుట మరచి సిగ్గుపడుచు లేక సువార్త ప్రకటించకుండా ఇంకా మౌనముగా ఉంటే నేడే ప్రభువు సన్నిధిలో మోకరించు, పరిశుద్ధాత్మ నీ అంతరంగములో ఉన్న భయము, దిగులు, సందేహాలు తొలగించి బలపరుస్తాడు. యోనా వలె ఓడ దిగువ నీవు ఉన్నట్లయితే దేవుడు పై మేడగదికి పేతరును తీసుకు వెళ్లినట్లు నిన్ను తీసుకువెళ్లి బలపరుస్తాడు. అంధకార సంబంధ క్రియలతో పోరాడుటకు ఒక సైనిక వీరునిగా సంసిద్ధము చేస్తాడు. ఒక నిజమైన శిష్యునిగా నీవు ఎక్కడికి వెళ్లిన సమాధానపరచబడతావు. వినయముగలవాడవై, అనేక వరములు కలిగి సంస్థకు నాయకుడు, సంఘానికి పెద్దగా ఉంటూ అపొస్తులులవలె లోకం తలక్రిందులు చేస్తావు. నీ యింట మరియు నీ హృదయమునుండి సువార్త బూర ప్రతిధ్వనిస్తుంది. దేవుని ప్రేమ నిన్ను బలవంతము చేస్తున్నది గనుక, భారతావనిలోని ఆరు లక్షల గ్రామాలు సువార్తీకరించబడి దీవించబడాలి. నీ ద్వారా కనీసం ఒక్క గ్రామమైనా ఈ యేడాది సువార్తతో వెలిగించబడాలి సంఘము అభివృద్ధినొందాలి - ఆమెన్. ■

---

## ప్రార్థన

**ఓ పరిశుద్ధుడవైన దేవా! నిన్ను స్తుతించి, ఆరాధించుటకు మేము నరులముగా సృజించబడ్డాము. ఏదెను తోటను నాశనం చేసిన నాటినుండి మా దేహము, ఆరోగ్యము, అవకాశాలు చెడగొట్టుకుంటున్నాము. పశ్చాత్తాపము కొరకు మదిలో మదనపడుతున్నాము, పరివర్తన కొరకు పాఠశాలలు తెరుస్తున్నాము. స్వతఃగా శిక్షించుకొంటున్నాము కానీ పరివర్తన చెందలేకపోతున్నాము. చెడు తలంపులను బట్టి మనస్సు స్థిరంగా నిలుపుకోలేకపోతున్నాము. మా కోప స్వభావమునుబట్టి ఇతరులతో సమాధానముగా జీవించలేకపోతున్నాము. చెడు వ్యసనముల వలన శరీరము క్షీణిస్తుంది. సృష్టికర్తవైన నీవే మమ్ముల్ని మార్చాలి. భూలోకములో సిలువ ధ్వజం నాటావు తద్వారా మా రక్షకుని మేము తెలిసికొన్నాము. నీకు స్తోత్రములు. పరమ రక్షకుని ద్వారా పాపము, శాపము మరణము మరియు సాతానుని నుండి విమోచించబడ్డామని విశ్వసిస్తున్నాము. ప్రభువా నీ ద్వారానే మా మనస్సు రూపాంతరపరచబడును. కృప ద్వారా యేసు నామములోనే శరీరము, లోకము మరియు శత్రువైన సాతానునిపై జయకేతనం ఎగురవేయగలము. మేము విశ్వాసులముగా మార్చబడ్డాము. మా శేష జీవితమంతయు అవసరతగల చోట్ల సిలువ సువార్త ప్రకటించుటకు సమర్పించుకుంటున్నాము. ప్రతి గ్రామం, ప్రతి నగరం యేసును గూర్చి తెలిసికొని జీవించులాగున ప్రార్థిస్తు యేసు నామములో అడుగుచున్నాము తండ్రి- ఆమెన్.**

# వెనుదిరుగము

మణిపూర్ రాష్ట్రంలో 7 రోజులు కవాతు ప్రార్థనలు నిర్వహించాము. గ్రామాలు ఖాళీ అయినవి, ఇళ్లులు
సేవకుల గృహాలు లూటీ చేయబడినవి. వాహనాలు తగులబడ్డాయి, విశ్వాస వీరుల సమాధి పెట్టెలు దుఃఖ
ఆర్తధ్వనితో ప్రభువు సన్నిధిలో మొఱపెట్టాము. జూన్ 13వ తారీఖున ఇంఫాల్ మరియు జూన్ 19వ
ప్రయాణం వలన అలసిపోయాము.

"ప్రతి 30 మీటర్లకు చెక్ పోస్టుల తనిఖీ చేయబడ్డాము. ప్రతి గ్రామములో స్వభద్రత కలిగియుండెను.
తార్పాలిన్ క్రింద బసచేశారు. చాలా మంది హతసాక్షులగుట వలన వారి నివాసస్థలముల ప్రక్కనే సమా
తుపాకీ తూటల శబ్దం ప్రతిధ్వనిస్తూనే ఉంది. తుపాకీ పేలుడు శబ్ధాలు వినబడగానే ప్రజలు వణికిపోతు
తండ్రిని నేను మోస్తువున్నాను. అడవి పొదల్లో ఆయనను దాచుకొంటూ మోసాను. నేను పరిచర్యకు వెళ్లిన
దాగొనేవాడు. దేవుడే మమ్మల్ని సంరక్షించాడు." **హృదయ విదారక సాక్ష్యం – సేవకుడు రోయి ముతంగ్.**

"గత నెలరోజులుగా నా గ్రామ ముఖమే చూడలేదు. భయాందోళన బెదిరింపులు ముగింపునకు రాలేదు."

"మా యింటిలో నేను తప్ప ఇంకెవ్వరూ యేసును ఎరుగరు. విశ్వాసుల సహవాసం మా గృహ
హాజరయ్యేవారు, ఈ వైపరిత్యం జరిగినా కూడా ఎవ్వరు వెనుకంజ వేయలేదు." **యవ్వనస్తుని సాక్ష్యం – రో**

"నేడు మాకు మందిరము లేదు. మందిరమున్న స్థలమును చూచినప్పుడెల్లా జలజల కన్నీరు కారుతుంది.
కోల్పోయిన మందిరమునకు మించిన మహిమాన్వితమైన మందిరము యేసయ్య ఇవ్వబోతున్నాడు!" **ఒక వి**

"మా గ్రామములో 35 మంది విశ్వాసులము కాని ఆరాధనకు 60 కంటె ఎక్కువ మంది హాజరగుచుంటి
చ.అడుగుల స్థలం. విశ్వాసులారా దయచేసి ముందుకు వచ్చి ఈ స్థలమును కొనుగోలు చేసి మందిరమ
**ప్రార్థన మనవి.**

"మాకు కలిగియున్నవన్ని కోల్పోయాము, కాని క్రీస్తు నందు విశ్వాసమును కోల్పోలేదు. యేసునుండి వెను
**విశ్వాసి యొక్క సాక్ష్యం.**

200 కుటుంబాలకు నాలుగవ విడత సహాయక కార్యక్రమాలు ముగించాము. వేల మంది బైబిళ్లు
తుడిచివేయుటకు ప్రయత్నం చేయుచున్నాము. మణిపూర్ శాంతి కొరకు ప్రార్థించే వారు ధన్యులు. ప్రాణం
క్రీస్తునందు నిరీక్షణ కోల్పోలేదు. విశ్వాసులు మరియు సేవకుల కొరకు ఏ రకమైన సహాయము చేయగల
విశ్వాసుల కొరకు చేతులు చాచి ఇచ్చినవారు ధన్యులు. **–సహో. కింగ్‌స్లే,** అసోసియేట్ డైరెక్టర్



అగ్నికి ఆహుతైనవి, మందిరాలు కూల్చబడినవి, ముతో నిండిపోయినవి. మేమంతా కన్నీళ్లు కారుస్తు తారీఖున కునౌ చేరున్నాము. 7 రోజుల ప్రార్థన

సుమారు 20వేల మంది ప్రజలు శరణార్థులుగా ధ చేయబడ్డారు. ప్రజల జీవితాల్లో భయము, భీతి, ం దాగొంటున్నారు. 88 సం.ల వయస్సుగల నా ప్పుడెల్లా నా తండ్రి తన యొక్క మంచం క్రింద

ప్రార్థన మనవి **– సేవకుడు రొమేష్ సింగ్.**

ము నందు నిర్వహించబడుచుండగా అనేకులు జిత్ మొయిబమ్

ఇది వాస్తవం. ఒక దినము రాబోతుంది, మేము శ్వాసి యొక్క స్వరం **– కెయినౌ గ్రామ విశ్వాసి**

మి. వరండాలో స్థలముండేది కాదు. ఇది 3500 ం నిర్మించండి." **– కెయినౌబొక్ గ్రామ విశ్వాసుల**

దిరిగే ప్రసక్తియే లేదు." **సువార్త క్షేత్రములోని ఒక**

చేతపట్టుకొని మందిరానికి వెళ్లేవారి కన్నీళ్లను నష్టం, ఆస్తి నష్టం, నివాసాలు కోల్పోయాము కాని మో గుప్పిళ్లు విప్పి సహాయపడుదాం. మణిపూర్



# మార్పు మరియు విడుదల



ఇటీవల కాలంలో పాపములో బంధించబడిన ప్రజలు విమోచన, విడుదల మరియు ఆధ్యాత్మిక వెలుగును పొందుకున్న వారి సంఖ్య క్రమేణా పెరుగుతుంది. అదే సమయంలో సత్యవెలుగును సువార్త ద్వారా పొందుకున్న వారు ప్రభువులో ఆనందిస్తున్నారు. దేవునికి స్తోత్రం కలుగునుగాక! ఉత్తర ప్రదేశ్‌లోని 512 గ్రామాలలో 199 ఆరాధన గుంపులు నెలకొల్పబడినవి. ఆరాధనలో పాల్గొనుటను బట్టియే కాకుండ వాక్యములో వీరంతా బలపరచ బడుతున్నారు. సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాలిభాగస్తులై ప్రజా సేవ చేస్తున్నారు. 7 సువార్త కేంద్రములలో 23 మంది ఉపాధ్యాయుల ద్వారా 597 మంది పిల్లలు నీతి కథలను విని పాపమునుండి విడుదల పొందుచున్నారు. సంఘములోని పెద్దలు, చిన్న గుంపు నాయకులు మందిరములో సమకూడి దేశము కొరకు ప్రార్థిస్తున్నారు. గ్రామ పరివర్తన కొరకు సంఘాభివృద్ధి కొరకు వీరు శ్రద్ధ కలిగియున్నారు. గ్రామాలు స్వయంపోషక వృత్తిని నేర్చుకొని భవిష్యత్తులో పురోభివృద్ధిలో నడవాలని గ్రామీణ స్త్రీలకు సమాజిక చేతివృత్తి పనులను నేర్పిస్తున్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాలు అనుదినం గ్రామాల్లో నేర్పించబడుతున్నాయి. భౌతికముగా సామాజికముగా ఆధ్యాత్మికముగా గ్రామస్తులు అన్ని విధాల పురోభివృద్ధి చెందాలని పరిచర్య దర్శనము కలిగియున్నాము. 16 మంది యవ్వనస్తులు భోజ్‌పురి ప్రాంతములో క్రీస్తు ప్రేమను తెలియజేయుటకు ముందుకు వచ్చియున్నారు. అంతియోకయ సంఘమువలె విశ్వాసులు సేవకులను గ్రామాలకు పంపించే బాధ్యత తీసికోవాలి ప్రార్థించండి.

**-సహో. అనీల్ కుమార్,** కో-ఆర్డినేటర్

2023-2024

జమాఖర్చుల నివేదిక

# కోత యజమానికి వేలాది స్తోత్రాలు!

**"ఆకాశమందుండు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి, ఆయన కృప నిరంతరముండును."**
కీర్తనలు 136:26

పరిచర్య పాలిభాగస్తులకు, ఏప్రిల్ 2023-మార్చి 2024 సంవత్సరములో జరిగిన సంగతులను వివరించుటకు సంతోషిస్తున్నాము. "మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నాము" (లూకా 17:10) అని దీనమనస్కులై ఒప్పుకొనుచున్నాము.

దేవుడు ఉత్తముడు. 1980వ సం. నుండి విశ్వవాణి పరిచర్యలను నడిపించుచున్నాడు. కల్వరి సిలువలో మనకొరకు ప్రాణం పెట్టిన రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అద్భుతకరమైన ప్రేమను ప్రకటించుటకు సాధనములుగా మనలను వాడుకొనుచున్నాడు. మన దేవుడు మార్పు చెందనివాడు. స్వజాతి సేవకులను పంపించుట, భారతీయ విశ్వాసుల యొక్క సహాయమును పొందుట అనే నినాదముతో ఇప్పటివరకు బలపరుస్తు ఉన్నాడు. దేవుని యొక్క మహాకృప, దేవుని బిడ్డల యొక్క ప్రార్థన ఆర్థిక సహాయము స్వచ్ఛందనాయకుల యొక్క ప్రయాసను బట్టి గత ఆర్థిక సంవత్సరములో గొప్ప ఆత్మల పంటను కోయగలిగాము.

గత ఆర్థిక సంవత్సరము 2023-2024లోని 12 నెలల్లో 13 నూతన జిల్లాలలో పరిచర్య ప్రారంభించాము. దేవుని మహాకృపను బట్టి 224 నూతన గ్రామాలకు సేవకులను పంపించాము. గత ఆర్థిక సంవత్సరముతో పోల్చితే పరిచర్యను ఎత్తిపట్టి 7% ఆర్థిక సహాయం దేవుని బిడ్డలు అధికముగా ఇచ్చారు. సత్ఫలిముగా నూతన సేవకులకు తర్ఫీదునిచ్చి 102 నూతన ఆరాధన గుంపులు ప్రారంభించాము. మొదటితరం విశ్వాసుల సంఖ్య 1,38,751కు చేరినది. 85 మందిరాలు నిర్మించి ప్రతిష్ఠించడమైనది మరియు 137 మందిరాలు నిర్మాణములో ఉన్నాయి.

గత ఆర్థిక సంవత్సరం 2023-2024లో మన పరిచర్య పాలిభాగస్తులు ఇచ్చిన ఆర్థిక సహాయము ₹75,42,53,201/-. పరిచర్య కొరకు ప్రార్థించి గ్రామదత్తు మరియు సువార్త విరాళపెట్టెల ద్వారా సహకరించిన ప్రతి ఒక్కరికి, పరిచర్య ప్రతినిధులకు, మందిర నిర్మాణము కొరకు దాతృత్వముగా ఆర్థిక విరాళములు అందించిన వారికి మా కృతజ్ఞతలు. గౌరవ బిషప్పులకు, కాపరులకు, సంఘనాయకులకు, విశ్వాసులకు మరియు పనోన్నతి సేవకులకు మా కృతజ్ఞతలు.

పరిచర్యలో కన్నీళ్లతో విత్తువారు సంతోషగానముతో పంటను కోతురు. భారతదేశములోని గ్రామాలకు సువార్త అందించుటలో పాలిభాగము కలిగి ఉండాలనుకున్న వారందరికి మా ఆహ్వానం. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆధ్యాత్మిక రాజ్యము విస్తరింపజేయుటలో మాతో సహకరించండి.

**రెవ.డా. విల్సన్ జ్ఞానకుమార్**
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**పి. సెల్వరాజ్**
ఛైర్మన్ - విశ్వవాణి నెట్‌వర్క్

## DONATIONS

Bank : State Bank of India
A/C No.: 37908265567
Branch : Kushaiguda, Hyderabad, India.
A/C Name : VISHWA VANI
IFS Code : SBIN0020362
You can send your donations using this QR Code or UPI ID: VISHWAVANIKRAJU@SBI
For more information ✆94 90 93 89 82. vishwavaninet@vishwavani.org
Please update us with the transaction detail so that we can acknowledge with the receipt

విశ్వాసవీరులు:

# అడుగుజాడలు



**అపొస్తలుడైన యాకోబు:**

యేసుక్రీస్తు యొక్క ఇద్దరు శిష్యుల పేర్లు యాకోబు అని వ్రాయబడి ఉంది. ఒకరు జబదయి కుమారుడైన యాకోబు, మరొకరు అల్ఫయి కుమారుడగు యాకోబు (మత్తయి 10:3). యేసు యొక్క నలుగురు సహోదరులలో ఒకడైన యాకోబు, యోసేపు, సీమోను మరియు యూదయ (మత్తయి 13:55) అనువారు.

చరిత్రకారుల ప్రకారముగా యేసు సహోదరుడైన యాకోబు క్రొత్తనిబంధనలోని యాకోబు పత్రిక యొక్క గ్రంథకర్త. కథోలిక ప్రతులలో తన పేరు 'పెరియ యగప్పర్' అని లిఖించబడి ఉంది. తన తండ్రి పేరు జెబదయ, తల్లిపేరు సలోమి. తన సహోదరుని పేరు అపొస్తలుడైన యోహాను. వీరు గలిలయులు. ఇతని తండ్రి జెబదయ ఒక కోపిష్టి. అదే గుణము యాకోబు కూడా కలిగియుండెనని, అతనొక ప్రతీకారము తీర్చుకొనే ఒక రౌడిగా ఉండేవాడని చరిత్ర చెబుతుంది.

యాకోబు యోహానులను యేసు పిలిచినపుడు వారు తమ వలలు బాగు చేసికొనుచున్నారు (మార్కు 1:19). పిలిచిన వెంటనే తమ వలలు విడిచి యేసును వెంబడించారు. ఎంత జటిలమైన పరిస్థితులు వచ్చిన యేసు కొరకు ఈ ఇరువురు సుళువుగా పని చేసేవారు. అందుకే యేసు ఈ ఇరువురికి "బోయనేర్గెసు" అని పేరు పెట్టెను. దీని అర్థము ఉరిమెడివారు (మార్కు 3:17).

సమరయులు యేసును అంగీకరించక నిర్లక్ష్యం వహించినపుడు వెంటనే ఇరువురు అన్నదమ్ములు కోపగించుకొని "ప్రభువా ఆకాశమునుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీ కిష్టమా?" అన్నారు (లూకా 9:55). పేతురు, యోహాను, యాకోబు అనువారు యేసునకు అంతరంగిక శిష్యులు. వీరు రూపాంతర కొండమీద, గెత్సెమనే తోటలో, యాయీరు కుమార్తె బ్రతికించబడినపుడు ఉన్నారు. యాకోబు యేసును గూర్చి గొప్ప ప్రత్యక్షత కలిగియుండెను (మార్కు 10:35-37). గనుక ఇద్దరు అన్నదమ్ములు ఒకరు కుడివైపున మరొకరు ఎడవ వైపున కూర్చుండ సెలవడిగారు. యేసు గెత్సెమనే తోటలో ప్రార్థనకు వెళ్ళి మెలకువగా ఉండి ప్రార్థించమని అడుగగా నిద్రపోయిన వారలో యాకోబు ఉన్నాడు. యేసు మరణ వేధన చూచినవాడు, చెమట రక్తముగా కారుట చూచినవాడు, పేతురు చేపలు పట్టుటకు వెళ్లినపుడు తనతో కూడా పోయినవాడు, సముద్ర తీరంలో యేసు కాల్చియిచ్చిన చేప రొట్టె తిన్నవాడు. పెంతెకోస్తునాడు పైమేడ గదిలో ఆత్మపొందిన వాడు.

యాకోబు యొక్క అద్భుతకరమైన సాక్ష్యమును విని ఒర్వలేని ఫినేహాసను మాంత్రికుడు దురాత్మలను విడిచెను. యాకోబు తన చేతి రుమాలు మాంత్రికుల వైపు విసరగా అవి పటాపంచలై పారిపోయినవి. యాకోబు యొక్క అధునాతన శక్తి ముందర ఎవరు నిలువలేక పోయిరి. ఒకసారి ఒక యవ్వనస్తున్ని ఉరి తీసి చంపారు. ఆ శిక్ష న్యాయమైనది కాదని యాకోబు వాదించి ఐదు రోజుల తర్వాత యేసు నామంలో బ్రతికించెను. యెరూషలేములో ఉన్న ఖైదీలకు యాకోబు సువార్త

ప్రకటించెను. స్పెయిన్ దేశానికి వెళ్లి సువార్త ప్రకటించెను. ఆయన యొక్క మరణము గూర్చి అపొ.కా. 12:1,2 లో వ్రాయబడి ఉంది.

క్రీ.శ.42లో హేరోదు అగ్రిప సంఘమును చిత్రహింసలకు గురిచేస్తు మొదట యాకోబును చంపాలని తీర్మానించుకొని మరణము వరకు కొట్టించి కత్తితో పొడిచి చంపెను. యేసు కొరకు మొదటి హతసాక్షియైన శిష్యుడు యాకోబు. గాని నేటికి తను వ్రాసిన పత్రిక ద్వారా మనతో మాట్లాడుతున్నాడు. కోపిష్టుడు మార్పుచెంది అనేక మంత్రశక్తులను యేసునామంలో ఎదుర్కొని, భారముతో సువార్తను ప్రకటించిన సువార్తయోధుడు. క్రీస్తు నిమిత్తం శిష్యులలో మొదటి హతసాక్షిగా ఉన్నాడు. యేసును రక్షకునిగా ఎరిగి, సువార్త విన్న మనం క్రీస్తు కొరకు ఏం చేస్తున్నాము? ఎన్నో అద్భుతాలు జీవితంలో చవిచూచిన మనం ప్రభువు పరిచర్య కొరకు కనీసం సువార్త ఎరుగని వారి నిమిత్తం శ్రమిస్తున్న సేవకులను ప్రార్థనలో ఎత్తిపడదాం. కనీసం ఒక్కొక్క విశ్వాసి సంఘంలో 5 విశ్వవాణి సువార్త విరాళ పెట్టెలు పంచిపెట్టి ధనం ప్రోగుచేసి సేవకు ఆర్థిక సహాయం అందిద్దాం. దేవుడు మిమ్మల్ని దీవించునుగాక!

**-రెవ.డా. గాబ్రియేల్ గంట,** బెంగళూరు.

# గుంటూరు పరిచర్య నివేదిక

జీవముగల యేసుక్రీస్తువారి ప్రశస్థ నామములో మీకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

గుంటూరు పట్టణంలో విశ్వవాణి పోషక పరిచర్య ద్వారా మారుమూల ఆదిమ జాతి ప్రజలకు సువార్తను అందించుటకు గ్రామాలను దత్తతు చేసికొని పోషించేవారు ముందుకు వస్తున్నారు.

జూన్ నెల 25వ తారీఖు మంగళవారం మన ప్రియులు విశ్వవాణి స్వచ్ఛంద నాయకులు మరియు విశ్వవాణి ప్రేయర్‌సెల్ ప్రతినిధి జి.డానియేల్‌బాబు గారి గృహాములో కేరళలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూడికకు వచ్చిన వారితో రివ్యూ మీటింగ్ జరిగింది.రెవ.డా.గాబ్రియేల్ గంటా గారు చక్కని వర్తమానం అందించారు. సువార్త పరిచర్యకు సహాయకరంగా 20 కానుక పెట్టెలను తీసుకున్నారు. 22 మంది ప్రియులు సమకూడి విశ్వవాణి పరిచర్య కొరకై ప్రార్థించారు. తేది 30.06.2024 ఆదివారం గుంటూరు నందు తెలుగు బాప్టిస్టు సంఘం మెయిన్ సర్వీస్‌లో విశ్వవాణి ఆదివారంగా పరిగణించడానికి ప్రభువు కృపనిచ్చారు. దైవజనులు రెవ.డా.గాబ్రియేల్ గంటా గారు వాక్యపరిచర్య చేయగా నేను పరిచర్య వివరాలను పంచుకున్నాను. ఈ సంఘం నుండి రూ.60 వేలు పరిచర్యకు కానుకలు సమకూర్చబడినవి. 4 గ్రామాలను దత్తతు చేసుకొని ప్రోత్సహించుటకు ప్రియ విశ్వాసులు ముందుకు వచ్చారు. అవకాశమిచ్చిన సంఘ సెక్రటరీ గారికి, చైర్మన్‌గారికి, ట్రెజరర్‌గారికి, స్టాండింగ్ కమిటీ సభ్యులకు మరియు స్త్రీ విభాగానికి ప్రత్యేక వందనాలు. దేవుని కృపలో జూలై 13,14 తారీఖుల్లో జాతాపు సువార్త క్షేత్రాలను దర్శించుటకు గుంటూరు పట్టణం నుండి ప్రియులు పి.సుమతి ప్రిన్సిపాల్ గారు, పి.సుచరిత టీచర్‌గారు మరియు పి. దేవమనమ్మ టీచర్‌గారు వచ్చారు. ఒడిషా సరిహద్దులలో ఎత్తైన పర్వతాల మధ్య రెల్ల అనే జాతాపు గ్రామంలో ఆదివారం ఆరాధనకు వెళ్లడం జరిగింది. ఈ రెల్ల సంఘం ఎంతో ప్రేమగల బలమైన సంఘం. మేము వారి సంఘాన్ని దర్శించి, వారితో మాట్లాడటం మాకెంతో సంతోషాన్ని కలిగించింది.

అక్కడనుండి 40 కి.మీ దూరంలో ఉన్న గుమ్మిడిగూడ అనే ఇంకో జాతాపు గ్రామానికి వెళ్లడం జరిగింది. దట్టమైన అడవుల మధ్య అనాగరికమైన ప్రజలు నివసించే ప్రాంతం 20 సం.ల క్రిందట ఈ గ్రామానికి విశ్వవాణి ద్వారా సువార్త వెళ్లడం జరిగింది, దాదాపు 150 మంది ఈ గ్రామంలో దేవుని సన్నిధికి వస్తున్నారు. 20 సం.ల క్రితం వీళ్లకు రేకులతో ఒక చిన్న మందిరం కట్టబడింది కానీ ఆ పాత మందిరం శిధిలావస్థలో ఉంది, మన పోషకులు సుమతి మేడం, సుచరిత మేడం మరియు దేవమనమ్మ గార్లు 9 లక్షల రూపాయలతో ఒక మంచి మందిరం కట్టుటకు తీర్మానం చేసుకున్నారు. వి.సి.ఎం సెక్రటరి రెవ.యు.వి అప్పలనాయుడు గారు మరియు ఏరియా మిషన్స్ కోఆర్డినేటర్ రెవ.గోపాల్ మరియు విశ్వవాణి సేవకులు మాతో ఉండి పరిచర్య అవసరతలను మాతో పంచుకున్నారు. **-రెవ.పి.జి.ఫిలిప్,** ఏరియా కోఆర్డినేటర్, గుంటూరు, సెల్. 9849301254

# నరసాపురం పరిచర్య నివేదిక

ప్రభువునందు ప్రియులైన విశ్వవాణి కుటుంబీకులందరికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో వందనాలు. దేవుని మహాకృపను బట్టి సవర గ్రామాలను దర్శించాము. విజయవాడకు చెందిన రాక్కాల నిరీక్షణరావు గారి జ్ఞాపకార్థముగా మరియు దైవజనులు రెవ.బి.సామ్యేల్ అయ్యగారి ప్రోత్సాహంతో రాక్కాల విజయబాబు-జెస్సిరాణిగారు పాండ్రసింగి గ్రామంలో నూతన మందిరాన్ని నిర్మించుటకు ₹12 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తేది 19.06.2024న ఈ మందిర ప్రతిష్ట కార్యక్రమము దేవునికి మహిమకరముగా జరిగినది, ఈ కార్యక్రమంలో ప్రియతల్లి విజయకుమారి గారు ప్రార్థించారు. రెవ.బి.సామ్యేలు గారు వాక్యపరిచర్య చేశారు. నూతన మందిర నిర్మాణం కొరకు సమర్పించుకున్న విజయబాబు గారి కుటుంబాన్ని దేవుడు దీవించును గాక. సహో.విజయబాబుగారు, జోసఫ్‌గారు, దానియేలుగారు, జూడ్‌గారు శుభాలు తెలియజేశారు మరియు చేరి వచ్చిన సేవకులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చెల్లంపూడి నుండి రాజు, శివ అభి పాల్గొని మందిరానికి కాంగోను వీరి చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాటలు, వీడియో తీసి అందించిన రాజును అభినందిస్తున్నాము. త్రిపుర రాష్ట్రంలోని కోక్‌బరోక్ బైబిల్స్ ముద్రణ కొరకు సహకరిస్తున్న దేవుని బిడ్డలందరిని బట్టి దేవుని స్తుతిస్తున్నాము. విశాఖ నుండి ఆర్.శ్రీనివాసరావుగారు (సి.ఇ), సిద్ధాంతం నుండి నరసింహమూర్తిగారు, పాలకొల్లు నుండి చాందిని, అభి,అక్కిరిక్కి, డానియేల్‌రాజ్, డేవిడ్‌రాజ్, దేవ్‌జోసఫ్‌రాజ్, కెవిన్ పీటర్‌సన్, కమలపెరోనిక, సుప్రిత్, మిల్కి, నిక్కి, చిన్ని వీరంతా బైబిల్స్ కొరకు సహాయాన్ని అందించారు. సహోదరి.జల్లీ కిషోర్‌బాయిగారు ఒక సైకిల్ కొరకు, చించినాడ నుండి ప్రియ అన్న గంటా సురేష్‌గారు ఒక మెగాఫోన్ కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరందరికి హృదయపూర్వక వందనాలు. కోయ,సవర గ్రామాలైన ఊటగుంపు, సికలబాయిలో మందిర నిర్మాణ పనులు వేగంగా జరగాలని ప్రార్థించండి, ఇప్పలగుంపు గ్రామంలో మందిర నిర్మాణానికి ఆటంకం తొలగాలని ప్రార్థించండి. పరిచర్య కొరకు ప్రార్థించి సహకరిస్తున్న మిమ్మును మీ కుటుంబాలను దేవుడు సమృద్ధిగా దీవించును గాక.

**-సహో.యన్.యేసురాజు** - 9441439517

# విశ్వవాణి పరిచర్యతో మా అనుబంధం



ప్రభువునందు ప్రియమైన విశ్వవాణి కుటుంబమునకు యేసుక్రీస్తు నామంలో శుభములు. విశ్వవాణి పరిచర్యలో పాలిభాగస్తులుగా ఉండటం దేవుడిచ్చిన ఆధిక్యత అని భావిస్తున్నాను. తొలిసారి విశ్వవాణి వారు పరమన్‌కేని యందు నిర్వహించిన జాతీయ విశ్వాసుల కూడికకు హాజరయ్యాను. అక్కడ దైవజనులు ఎమిల్ అన్నగారి ద్వారా దేవుని వాక్యము విని ప్రేరేపించబడి కొంచెము సేవ కొరకు సహాయాన్ని ప్రారంభించాను. సహో.పారయ్య నాయుడుగారి నడిపింపుతో విశ్వవాణి పరిచర్యలో బలపడి మొదట ఒక గ్రామం దత్తత తీసికొన్నాను.

సువార్త క్షేత్రముల సందర్శన: మేము దత్తత చేసుకున్న గ్రామం ములకలగూడెం (పోలవరం దగ్గర), ఇప్పుడు ఈ గ్రామం పోలవరం ముంపు ప్రాంతంలో ఉన్నది. తరువాత 2009 అక్టోబర్ 13,1,15 తేదీలలో నేను మరియు నా కుటుంబ సభ్యులతో సహో. పారయ్య నాయుడు మరియు సహో.అప్పలనాయుడుగార్ల నడిపింపుతో ఆంధ్ర మరియు ఒడిస్సా సరిహద్దు ప్రాంతాలలోని జాతాపు గ్రామాలను దర్శించాము. ఇది మా జీవితంలో మరువలేని ఒక ప్రత్యేక అనుభవం. అక్టోబర్ 13న మేము ఉరిటి గ్రామాన్ని దర్శించాము. ఆ గ్రామాన్ని చేరుకోవడానికి 9 కి.మీ. భయంకరమైన అడవిలో కాలినడకన కొండలు ఎక్కివెళ్ళాము. అక్కడ ఉన్న 70 మంది విశ్వాసులతో ప్రభువును ఆరాధించి తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించాము. నా భార్య శ్రీమతి మేరి జాక్విలన్ మరియు నా కుమార్తె స్టెల్లా స్వార్తి ఆ కొండలలో నడువలేని పరిస్థితిని బట్టి ఆ గ్రామ యవ్వనస్తులు డోలీలను ఏర్పాటు చేసి వీరిద్దరిని మోసుకుంటూ ఆ అడవిలో అర్ధరాత్రి కొండ దిగువకు తీసుకువచ్చారు. ఆ దృశ్యాలు ఇప్పటికి మా కన్నుల ముందు ఉన్నాయి. వారు మాపై చూపిన నిష్కపటమైన ప్రేమను గ్రహించగలిగాము. మమ్మల్ని మోసినందుకు వారికి డబ్బులు ఇవ్వబోతే మా ఆశీర్వాదాలు కోల్పోతామని వారు అన్న మాటలు ఇప్పటికి మా చెవులకు వినపడుతూనే ఉన్నాయి. ఇటువంటి అతి భయంకర మరియు ప్రమాదకర ప్రయాణాలను మేము ఆ మూడు రోజులు చేసాము.

తరువాత రోజు దోనుబాయి గ్రామంలో సవర యవ్వనస్తుల కూడికలో పాల్గొన్నాము. సుమారు 1000 మంది హాజరయ్యారు. అక్కడ వాక్యం పంచుకోవడానికి దేవుడు అవకాశం ఇచ్చాడు. మూడవరోజు డి.కె.పర్తి గ్రామాన్ని దర్శించాము. తాటిపూడి జలాశయములో పడవలో వెళ్లి అక్కడ సేవను చూసి మరల ఆ చిన్న పడవలో తిరుగు ప్రయాణమయ్యాము. చీకటిలో చిన్న పడవలో ఆ ప్రయాణం ఊహించుకుంటుంటే భయమేస్తుంది. ఇవన్నీ విశ్వవాణి ద్వారా ప్రభువు యిచ్చిన భాగ్యము. విశ్వవాణి సేవా పరిచర్య ప్రత్యక్షంగా చూసిన మేము యిక మిషనెరీల కొరకై ప్రార్థించి వారికి సహకరించాలని తీర్మానించుకొని అప్పటినుండి మూడు గ్రామాలను దత్తత చేసుకున్నాము. అంతే కాకుండా మా యొక్క సహోదరి సహోదల కుటుంబాలను శ్రేయోభిలాషులన కూడా ఈ పరిచర్యకు నా శ్రీమతి మేరి జాక్విలన్‌గారు పరిచయం చేసారు. వారి ద్వారా ఇప్పుడు సుమారు 7 గ్రామాలు దత్తత తీసికొని పరిచర్యకు సహకరిస్తున్నాము.

ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగ దినాలలో ఫీల్డ్‌లోని పేదలకు చీరలు మరియు ప్రత్యేక అవసరతలకై సహాయాలు అందజేస్తున్నాము. అలాగే మా కుమార్తె స్టెల్లా స్వార్తి మరియు కుమారుడు శ్యామ్ ప్రీతిష్ కూడా వ్యక్తిగతముగా ఆత్మీయముగా బలపర్చబడి మిషన్ పరిచర్యకై భారము కలిగి ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతము ఉద్యోగ విరమణ పొంది స్వచ్ఛంద నాయకునిగా విశ్వవాణి సేవలో ముదుకు సాగుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన విశ్వవాణి నాయకులకు మరియు సహో.పి.జి. ఫిలప్ గారికి హృదయపూర్వక వందనములు. **-జి.ఎ. ప్రభాత్ కుమార్ శామ్,** గుంటూరు

# సువార్త క్షేత్రముల సమాచారములు



**స్తుతించండి - ప్రార్థించండి**

"సర్వభూమియు
ఆయన మహిమతో
నిండియుండును గాక."
(కీర్తనలు 72:19)

**1. జమ్ము కాశ్మీర్** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 361*

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 5 కుటుంబాలు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొని రిడియన్ విశ్వాస సహవాసంలోనికి చేరెను. ఒకప్పుడు పరిచర్యను వ్యతిరేకించిన కరంచద్ సత్యాన్ని తెలుసుకొని విశ్వాసిగా మారెను. పొండరియా మరియు జశ్వాన్ ప్రాంతాల్లో పరిచర్య ప్రారంభించుటకు ప్రభువు ద్వారాలు తెరచెను. సేవకుడు సంజయ్‌భగత్ కుటుంబానికి సంతానం దయచేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* మారుమనస్సు పొంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనిన నలుగురి ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు, తండా క్షేత్రములో చిన్నారుల కార్యక్రమానికి హాజరైన చిన్నారులపై ప్రభువు దీవెనలు కుమ్మరించబడునట్లు, గగోర్ సువార్త క్షేత్రములో నూతన మందిర నిర్మాణానికి స్థలం అవసరం, దేవుని వాక్యాన్ని ఆసక్తితో వింటున్న ధరంకుండ్ గ్రామస్తుల సంపూర్ణ రక్షణ కొరకు ప్రార్థించండి.

**2. హిమాచల్ ప్రదేశ్** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 711*

*స్తుతించండి:* బరోట్ గ్రామంలో నిర్వహించిన రాత్రికాల కూడిక ద్వారా నలుగురు మారుమనస్సు పొందారు. మారుమనస్సు పొందిన 8 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకున్నారు. ఫీల్డ్‌సర్వే ద్వారా పరిచర్యకు 15 గ్రామాలు నూతనంగా గుర్తించబడినవి. 42 సువార్త క్షేత్రాలకు చెందిన 140 గ్రామాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికల ద్వారా పరిచర్యకు నూతన నెళవరులను దయచేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* సేవకుడు గురుదేవ్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు స్వస్థత కొరకు, సంపూర్ణకాల పరిచర్య చేయుటకు తీర్మానించుకున్న 10 మంది యౌవ్వనస్తులు కొరకు, 223 గ్రామాల్లో విత్తబడిన వాక్యం ముప్పది వంతులుగాను, అరువది వంతులుగాను, నూరంతలుగాను ఫలించునట్లు, గేత మరియు బంగ్రాన్ క్షేత్ర సంఘ విశ్వాసులు తమ ప్రక్క గ్రామస్తులకు సువార్త ప్రకటించునట్లు ప్రార్థించండి.

**3. పంజాబ్** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 442*

*స్తుతించండి:* ప్రభువు నడిపింపును బట్టి సువార్త క్షేత్రాల్లో మారుమనస్సు పొంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకున్న వారి సంఖ్య వందకు చేరినది. సేవకుడు నరేంద్రహర్పాల్ కిడ్నీ సమస్య నుండి సంపూర్ణ స్వస్థతనొందెను. కొట్లసాహియా గ్రామంలో సహో.రాకేష్ కుటుంబానికి ప్రభువు సంతానం దయచేసెను. సువార్తను విని తమ జీవితాలను ప్రభువునకు సమర్పించుకున్న 20 మంది యౌవ్వనస్తులను బట్టి దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* 10 గ్రామాల్లో నిర్వహించనున్న విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమ ఏర్పాట్లు కొరకు, 45 ప్రాంతాల్లో నిర్వహించిన రాత్రికాల కూడికల ద్వారా పరిచర్యకు నూతన నెళవరులను ప్రభువు దయచేయునట్లు, రంగర్‌నగర్ కు చెందిన నూతన విశ్వాసి హీర తన సాక్ష్యం ద్వారా అనేకులను ప్రభువులోనికి నడిపించునట్లు, గుర్ధాస్‌పూర్ మరియు బతిండ జిల్లాల్లో నిర్వహిస్తున్న ఫీల్డ్‌సర్వేలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.

**4. ఉత్తరాఖండ్** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 104*

*స్తుతించండి:* సహోదరి.దీప కుటుంబం సువార్త విని మారుమనస్సు పొంది విశ్వాస సహవాసంలో చేరెను.

శ్యామ్‌పూర్ మరియు జయదేవ్‌పూర్ గ్రామాల్లో పరిచర్యను ప్రారంభించుటకు ప్రభువు సహాయం చేసెను. సువార్త క్షేత్రంలో నిర్వహించిన బహిరంగ సువార్త కూడిక ద్వారా 52 మంది విశ్వాసులు మరియు 200 మంది చిన్నారులు ఆధ్యాత్మికంగా దీవించబడ్డారు. ప్రతీత్ నగర్‌లో మందిర నిర్మాణాన్ని ప్రారంభించి పనులను కొనసాగించుటకు సహాయం చేస్తున్న దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* ఆయా సువార్త క్షేత్రాల్లో కొనసాగుతున్న ఉపవాస ప్రార్థన కూడికల ద్వారా సంఘాల్లో అద్భుత కార్యాలు జరుగునట్లు, విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధపడుతున్న 20 మంది యొక్క ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు, భగవాన్‌పూర్ నందు పరిచర్య ప్రారంభించుటలో దేవుని నడిపింపు కొరకు, సేవకుడు ప్రదీప్‌కుమార్ గారి భార్య కవిత అనారోగ్యముతో బాధపడుతున్నది సంపూర్ణ స్వస్థతను ప్రభువు దయచేయునట్లు ప్రార్థించండి.

**5. హర్యానా** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 34*

*స్తుతించండి:* జదౌల క్యాంప్ ద్వారా 10 మంది తమ భవిష్యత్తును ప్రభువుకు అప్పగించుకొనెను. యేసు నామములో స్వస్థతనొందిన సహోదరి.దర్భింద్, ఆశ మరియు తుషార్ తమ సాక్ష్యాన్ని అనేకులకు ప్రకటిస్తున్నారు. 16 క్షేత్రాల్లో నిర్వహించబడిన చిన్న పిల్లల కార్యక్రమాల్లో 470 మంది చిన్నారులు పాల్గొని ఆధ్యాత్మికంగా దీవించబడ్డారు. సాహ క్షేత్రానికి చెందిన 10 మంది మారుమనస్సు పొంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* సహో.సింగ్ టి.బితో బాధపడుతున్నాడు సంపూర్ణ స్వస్థత కొరకు, పరిచర్య వ్యతిరేకతలు ఎక్కువగా ఉన్న సెర్సా మరియు జత్తికలన్ ప్రాంతాల్లో ప్రభువు తన సేవకులను ధైర్యంగా నడిపించునట్లు, క్రీస్తులో కలిగివున్న విశ్వాసాన్ని బట్టి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్న సోదరి.మీన భద్రత కొరకు, సోనిపడ్, పల్వాల్ మరియు ఫటెహాబాద్ జిల్లాలనుండి సంపూర్ణకాల సేవకులను ప్రభువు లేవనెత్తునట్లు ప్రార్థించండి.

**6. రాజస్థాన్ - బన్స్వారా ప్రాంతం** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 459*

*స్తుతించండి:* భీమ్‌పుర ప్రాంతానికి చెందిన యౌవ్వనస్తుడు పొందిన మారుమనస్సును బట్టి కుటుంబం సమాధానపడెను. మారుమనస్సు పొందిన 20 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. మస్కబదకు చెందిన సహో.లక్ష్మణ్ బైబిల్ పఠన తరగతి నిమిత్తం తమ గృహాన్ని తెరచెను. పాటి మరియు వాగేరి ప్రాంతాల్లో నిర్వహించిన చిన్నారుల కార్యక్రమాలు 230 మంది దీవెనకరముగా ఉన్నవి. సహో.బబ్లికు తన బలహీనతలనుండి సంపూర్ణ స్వస్థతనిచ్చి గర్వావట్ గ్రామంలో సువార్త ప్రకటించుటకు సహాయం చేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* సహో.బెరు కుటుంబాన్ని ప్రభువు బీదరికం నుండి తప్పించునట్లు, రెగానియా మరియు రతన్‌పూర్ ప్రాంతాల్లో వాక్యం వినిన వారి హృదయాలు నూతన పరచబడునట్లు, ఫీల్డ్‌సర్వే నిర్వహించిన సజ్జన్‌గర్ మరియు కుషల్‌గర్ తాలుకలో సువార్త క్షేత్రాలు నూతనంగా ప్రారంభించబడునట్లు, 63 సువార్త క్షేత్రాల్లో ఉన్న వారందరు సువార్త పరిచర్యలో పాల్గొనునట్లు ప్రార్థించండి.

**7. ఉత్తర ప్రదేశ్ - లక్నో ప్రాంతం** — *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 1476*

*స్తుతించండి:* శర్ధానగర్‌లో బైబిల్ పఠన తరగతి నూతనంగా ప్రారంభించబడినది. మారుమనస్సు పొందిన 32 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. సహో.విశాల్‌కుమార్ కుటుంబం ప్రభువును సేవించుటకు తీర్మానించుకున్నారు. సహో.రోహన్ కొరకు ప్రార్థించగా టి.బి నుండి స్వస్థతనొందెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* కస్త మరియు గణేష్‌పూర్ ప్రాంతాల్లో పరిచర్య ప్రారంభించుటకు ద్వారాలు తెరువబడునట్లు, భకారి మరియు మోహమ్మద్‌పూర్ క్షేత్రాల్లో నూతన మందిరాల ప్రతిష్ట కార్యక్రమ ఏర్పాట్ల కొరకు, అన్వేషకుల కూడిక కొనసాగుతున్న జమునియ ప్రాంత ప్రజల సంపూర్ణ రక్షణ కొరకు, ఓయిల్ క్షేత్రంలో మందిర నిర్మాణం సకాలంలో పూర్తిచేయబడునట్లు ప్రార్థించండి.

**8. ఉత్తర ప్రదేశ్ - భోజ్‌పురి ప్రాంతం** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 1130*

*స్తుతించండి:* 138 గ్రామాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికల ఫలితంగా 157 మంది సువార్తను వినటకు ఆసక్తి కలిగివున్నారు. భోజ్‌పురి తెగకు చెందిన 34 కుటుంబాలు సమీప సువార్త క్షేత్రాల్లోనికి నూతనంగా చేరెను. ప్రభువును తన స్వరక్షకునిగా అంగీకరించిన యౌవ్వనస్తుడు జితేంద్రకుమార్ తన నూతన అనుభవాలను తోటివారితో పంచుకుంటున్నాడు. కోల్కుమ్ మరియు ముసాహి నందు ప్రజలు సువార్తను వినుటకు తృష్ణ కలిగివున్నారు. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* ఘురిపూర్‌కు చెందిన సోదరి అంజలిదేవి టి.బి తో బాధపడుతున్నది స్వస్థత కొరకు, పాలి మరియు ఖాజురి ప్రాంత ప్రజల జీవనశైలి మెరుగుపరచబడునట్లు, నూతన సువార్త క్షేత్రాల్లో కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభమగునట్లు, నెవాడ క్షేత్రములోని నూతన మందిర నిర్మాణం సకాలంలో పూర్తిచేయబడునట్లు, 16 సువార్త క్షేత్రాల్లో నూతన మందిరాలు నిర్మించుటకు అవసరమైన స్థలాన్ని కొనుటకు తీసుకున్న చొరవ ఫలించునట్లు ప్రార్థించండి.

**9. బీహార్** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 880*

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 18 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. సువార్త క్షేత్రాల్లో నిర్వహించిన చిన్నారుల కార్యక్రమాల ద్వారా 863 మంది చిన్నారులు ఆటలు, కథలు మరియు కంఠత వాక్యాల ద్వారా దీవించబడ్డారు. బుక్షార్ జిల్లాలో నిర్వహించిన ఫీల్డ్‌సర్వే ద్వారా పరిచర్య కొరకు 63 గ్రామాలు నూతనంగా గుర్తించబడినవి. 5 సువార్త క్షేత్రాల్లో నిర్వహించిన యౌవ్వనస్తుల కూడికల ఫలితంగా సంఘాభివృద్ధిని క్రమంగా విస్తరింపజేస్తున్న దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* భోజ్‌పురి విశ్వాసులు కొరకై నిర్వహించనున్న మేళ ఏర్పాట్లు కొరకు, సువార్త క్షేత్రాల్లో ప్రభువు అనుగ్రహించిన 7 నూతన మందిరాలు చుట్టు ప్రహరీగోడలు నిర్మించబడునట్లు, నక్కిచక్ సంఘ విశ్వాసుల ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు, విశ్వాసులు విస్తరిస్తున్న 10 క్షేత్రాల్లో నూతన మందిరాలు నిర్మించుటకు స్థలం కొనవలసి ఉన్నది ప్రార్థించండి.

**10. జార్ఖండ్** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 625*

*స్తుతించండి:* హరూప్ క్షేత్రంలో నిర్వహించిన రాత్రికాల కూడికలు 60 మంది విశ్వాసులకు దీవెనకరముగా ఉన్నవి. 22 మంది తమ పాపములు యేసులో ఒప్పుకొని మారుమనస్సు పొందెను.ఒరావొన్ మేళా ద్వారా భార్నో ప్రాంతంలో సువార్త ప్రకటించుటకు ప్రభువు ద్వారాలు తెరచెను. అన్వేషకుల కూడిక ద్వారా ప్రభువు ప్రేమను 68 మందికి తెలియజేయడానికి తన కృపనిచ్చిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* నూతన విశ్వాసి శ్యామ్‌భుయాన్ ప్రారంభించిన ఇటుకబట్టీ పనిలో దేవుని దీవెనలు ఉండునట్లు, తురియంబ మరియు కెనబిత క్షేత్రాల్లోని విశ్వాసుల సంఖ్య విస్తరించునట్లు, సహో.కరిష్మా గత 8 సం.ల నుండి మానసిక రుగ్మతతో బాధపడుతుంది ప్రభువు సంపూర్ణ స్వస్థతనిచ్చునట్లు, ఇటీవల పరమునకేగిన పరిచర్య కో-ఆర్డినేటర్ ఇమ్మానుయేలు కుజుర్ భార్య మరియు ఇద్దరు కుమార్తెలకు ప్రభువు ఓదార్పు దయచేయునట్లు ప్రార్థించండి.

**11. పశ్చిమ బెంగాల్ - కూచ్‌బెహార్ జిల్లా** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 4*

*స్తుతించండి:* దిపులైన్‌లో సువార్త పత్రికల ద్వారా దేవుని ప్రేమను 60 మంది తెలియజేయుటకు అవకాశం దొరికెను. సంతానం పొందుకున్న సోదరి.ఆస్రిత కుటుంబం తమ సాక్ష్యాన్ని ఇతరులకు ప్రకటిస్తున్నారు. ధోవాలబస్తీలో ప్రభువును గూర్చి తెలుసుకొనుటకు ఆసక్తి కలిగివున్న 3 కుటుంబాలను బట్టి దేవునికి స్తోత్రములు. సాల్ధురలో ప్రకటించిన దేవుని వాక్యము ద్వారా 15 మంది ఆధ్యాత్మికంగా దీవించబడ్డారు. హల్లేలూయ! *ప్రార్థించండి:* మానసిక రుగ్మతతో బాధపడుతున్న 26 యేళ్ల అరుణ్‌లోహర్ సంపూర్ణ విడుదల కొరకు, రుయిదుంగ క్షేత్ర విశ్వాసులకు రహదారి సౌకర్యాలను ఏర్పరచునట్లు, దేవుని పరిచర్యకు ఆటంకంగా ఉన్న సుకుమార్‌ను ప్రభువు దర్శించునట్లు, మోతిరామ్‌లైన్ మరియు ఉత్తర్ పనియేల్‌గురి

ప్రాంత సేవకులలకు బసచేసి పరిచర్యను జరిగించుటకు గదులు నిర్మాణం అత్యవసరం ప్రార్థించండి.

**12. పశ్చిమ బెంగాల్ - డార్జిలింగ్ జిల్లా** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 41*

*స్తుతించండి:* తైపో క్షేత్ర విశ్వాసుల సహవాసంలోనికి 3 కుటుంబాలు నూతనంగా చేరెను.సహో.అజయ్‌తిగ్గ వాక్యాన్ని విని త్రాగుడుకు సంపూర్ణ స్వస్థి పలికెను. సహో.కవల్‌ఒరావొన్ గృహములో నిర్వహించిన బైబిలు పఠన తరగతికి 10 మంది నెళవరులు హాజరవుతున్నారు. సువార్త పరిచర్య నిమిత్తం సోదరి. ఉమతురి తమ గృహాన్ని తెరువగా 21 మంది హాజరై ప్రభువు ప్రేమను చవి చూస్తున్నారు. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* బిజియమోని మరియు కమల ప్రాంతాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికలకు ఫలితంగా ప్రభువు నూతన నెళవరులను దయచేయునట్లు, కంటివిత గ్రామంలో సువార్త వినిన 36 మంది యేసులో నూతన పరచబడునట్లు, మానసిక రుగ్మతతో బాధపడుతున్న థామస్‌కుజుర్ సంపూర్ణ స్వస్థత కొరకు, రతన్‌లాల్‌పల్లిలో ప్రారంభించిన చిన్నారుల పరిచర్య ఆ పిల్లలందరికి దీవెనకరముగా ఉండునట్లు ప్రార్థించండి.

**13. పశ్చిమ బెంగాల్ - కోల్‌కత ప్రాంతం** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 188*

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 18 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. 85 గ్రామాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికల ద్వారా ప్రభువు పరిచర్యకు నూతన నెళవరులను దయచేసెను. పరిచర్య సమన్వయకర్త సహో.బికాస్‌ముల్లిక్ కుమారుడు సుబ్రయ్‌జ్యోతి కీళ్లనొప్పుల సమస్య నుండి సంపూర్ణ విడుదలనొందెను. ధరన్ మరియు ఖర్న గ్రామాల్లో నూతన పరిచర్యను ప్రారంభించుటకు సహాయం చేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* నూతన మందిరాన్ని కలిగివున్న గొనువ క్షేత్ర విశ్వాసులు తమ ప్రక్క గ్రామస్తులకు సువార్తీకరణ చేయునట్లు, ఎజ్రాక్యాంప్ ద్వారా 50 మంది నూతన సేవకులు ఎంపికలో దేవుని నడిపింపు కొరకు, నూతన విశ్వాసులు నాదుమండి మరియు మమతధార ను ప్రభువు ఆధ్యాత్మికంగా దీవించునట్లు, మొదటిసారిగా సువార్త వినిన కస్తోర్ గ్రామస్తుల హృదయాల్లో పరిశుద్ధాత్మ దేవుడు కార్యము చేయునట్లు ప్రార్థించండి.

**14. సిక్కిం** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 38*

*స్తుతించండి:* తోకటార్ గ్రామ పరిచర్యలో సహో.భూవసన్‌రాయ్ సమాధాన పాత్రగా ఉన్నాడు. మారుమనస్సు పొందిన ఏడుగురు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకున్నారు. సంపూర్ణకాల పరిచర్య చేయుటకు తీర్మానించుకున్న ముగ్గురు యౌవ్వనస్తులను బట్టి దేవునికి స్తోత్రములు. పక్యోంగ్, గెయ్‌జింగ్ మరియు గ్యాంగ్‌టక్ జిల్లాల్లో పరిచర్యను ప్రారంభించుటకు 90 గ్రామాలు నూతనంగా గుర్తించబడినవి. హల్లేలూయా! *ప్రార్థించండి:* క్రీస్తులో కలిగివున్న విశ్వాసం ద్వారా ఎన్నో వ్యతిరేకతలను ఎదుర్కొంటున్న సోదరి.సునీతలింబూ భద్రత కొరకు, దిగువ రింబి మరియు దిగువ భలుథాంగ్ క్షేత్రాల్లో సేవకులకు గదులు నిర్మించబడునట్లు, నూతన విశ్వాసులు కిరెన్‌తాప మరియు యోంగెల్‌లెప్చా ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు,సహో.మింగ్‌మా సాక్ష్యము ద్వారా తన కుటుంబమంతా విమోచింపబడునట్లు ప్రార్థించండి.

**15. అస్సాం** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 114*

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన ఆరుగురు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. సంతాలి తెగకు చెందిన 5 కుటుంబాలు రంగిజో సువార్త క్షేత్రంలో నూతనంగా చేరెను. క్రీస్తులో నూతన పరచబడిన సహోదరి. మోంగల్‌సోరెన్ మరియు స్వప్నమర్థిలను బట్టి దేవునికి స్తోత్రములు. హెమాయిలెంగ్తె మరియు బోయికువాగొన్ ప్రాంతాల్లో సువార్త పరిచర్యను ప్రారంభించుటకు ప్రభువు ద్వారాలు తెరచెను. హల్లెలూయ! *ప్రార్థించండి:* మోహన్‌పూర్‌లో కొనసాగుతున్న అన్వేషకుల కూడిక ద్వారా నూతన ఆత్మలను ప్రభువు దయచేయునట్లు, సహోదరి.సన్‌శ్రీ మరియు పూర్ణిమ క్రీస్తులో కలిగివున్న విశ్వాసంలో స్థిరంగా ఉండునట్లు, హతిదుబ గ్రామ యౌవ్వనస్తులకు సువార్తను పరిచయం చేయుటకు చేసిన ప్రయాస

ఫలించునట్లు, అధిక వర్షప్రభావం ద్వారా తమ వస్తువులు మరియు అత్యవసర సామగ్రిని కోల్పోయిన కుటుంబాల భద్రత మరియు పునరావాస ఏర్పాట్లు కొరకు ప్రార్థించండి.

**16. మణిపూర్** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 78

*స్తుతించండి:* దేవుని వాక్యాన్ని మొదటిసారిగా 342 మంది విన్నారు. హెయినొభౌక్ క్షేత్రంలో ఒకప్పుడు పరిచర్యను వ్యతిరేకించిన 5 కుటుంబాలు సత్యాన్ని ఎరిగి ప్రభువు సేవించెను. 78 మంది విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధపడుతున్నారు. సహోదరి.తొంబా మరియు రాణిబాల గృహాల్ని బైబిలు పఠన కేంద్రాలుగా మార్చుటకు అవకాశమిచ్చిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* జిరిబామ్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు సమాధానం కలుగునట్లు, తన బిడ్డలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఖుమోజంబా మరియు ప్రమోద్‌సింగ్ హృదయాల్లో దేవుడు కార్యము జరిగించునట్లు, సహో.తిన్‌పి క్యాన్సర్‌తో పోరాడుతున్నది సంపూర్ణ స్వస్థత కొరకు, తమ నిత్యవసర సరుకులను పోగొట్టుకొని పునరావస కేంద్రాల్లో నివసిస్తున్న వారి జీవన విధానం తిరిగి సాధారణ స్థితికి చేరునట్లు ప్రార్థించండి.

**17. త్రిపుర** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 228

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 39 మంది తమ నూతన విశ్వాసాన్ని యేసులో ఒప్పుకున్నారు. అతాయిబరి సువార్త క్షేత్రంలోనికి రెండు కుటుంబాలు నూతనంగా చేరినవి. అన్వేషకుల కూడిక నిర్వహించిన పాఅంగ్‌కమి నందు పరిచర్య ప్రారంభించుటకు ద్వారాలు తెరువబడెను. 4 సువార్త క్షేత్రాల్లో నూతన మందిర ప్రతిష్టను క్రమంగా జరిగించుటకు కృప చూపిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* రూత్రైకమి క్షేత్ర విశ్వాసులు క్రీస్తు ప్రేమను ఇతరులకు ప్రకటించునట్లు, గుమ్‌సింగ్ క్షేత్రంలో ఉన్న పరిచర్య వ్యతిరేకతలను ప్రభువు శాశ్వతంగా తొలగించునట్లు, చెచువకమి క్షేత్రానికి చెందిన సంఘపెద్ద ప్రభువు చెంతకు చేరెను, విడిచి వెళ్లిన కుటుంబానికి ఓదార్పు కలుగునట్లు, సంతానం కొరకు ఎదురు చూస్తున్న సహో.కుంజో-అమ్రిత కుటుంబాన్ని ప్రభువు దర్శించునట్లు ప్రార్థించండి.

**18. ఒడిషా - గజపతి, గంజాం జిల్లాలు** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 823

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 44 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. జంగ్దార్, లువబ మరియు సబలడ క్షేత్రాల్లో పరిచర్యకు ఆటంకముగా ఉన్న వారిని ప్రభువు తన ప్రేమతో సంధించెను. ధనగావొన్, ఆధిర్ మరియు కురుగుడ నందు నూతనంగా సహవాసములు ఏర్పరచబడినవి. తనకు ప్రాణహాని చెయ్యాలి అనుకున్న వారి నుండి నూతన విశ్వాసి సహో. గషిరామ్‌ప్రధాన్‌ను అద్భుతంగా కాపాడిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* పత్రాపూర్ తాలుకలో ఫీల్డ్‌సర్వే ద్వారా గుర్తించబడిన 50 గ్రామాలకు నూతనంగా సేవకులు పంపించబడునట్లు, లంగాలకునియ ప్రాంతంలో జరుగుతున్న పరిచర్య ద్వారా పరిసరాల్లో ఉన్న 118 గ్రామాలు రూపాంతరపరచబడునట్లు, అంకులి మరియు బరుతాల్ ప్రాంతాలకు సేవకులను పంపుటలో దేవుని నడిపింపు కొరకు, సేవకుడు సంతోష్ గొమాంగో తన పాటలు మరియు సంగీతం ద్వారా అనేకుల మధ్య సువార్త పరిచర్యను విస్తరింపజేయుటకు చేస్తున్న ప్రయాసను ప్రభువు దీవించునట్లు ప్రార్థించండి.

**19. ఒడిషా - హో, సంతాలి ప్రాంతం** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 362

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన 25 మంది యేసే తమ రక్షకుడని ఒప్పుకున్నారు. హో మరియు సంతాలి తెగ ప్రజల మధ్య 3 మందిరాలను ప్రతిష్టించుటకు ప్రభువు సహాయం చేసారు. శిఖర్జాటి క్షేత్ర విశ్వాసులు వాక్యాన్ని అన్వయింపు చేసుకొని కలిగివున్న ఆధ్యాత్మిక రూపాంతరాన్ని బట్టి దేవునికి స్తోత్రములు. సంపూర్ణకాల పరిచర్య చేయుటకు 15 మంది యౌవ్వనస్తులు తీర్మానించుకున్నారు. హల్లేలూయా! *ప్రార్థించండి:* కడఘుట్ల క్షేత్ర విశ్వాసులు దేవుని ప్రేమను తమ ప్రక్క గ్రామస్తులకు ప్రకటించునట్లు, 5 సువార్త క్షేత్రాల్లో చివరి దశలో ఉన్న నూతన మందిర నిర్మాణాలు సకాలంలో

పూర్తిచేయబడునట్లు, హో మరియు సంతాలి క్షేత్ర సేవకుల తర్ఫీదు నిమిత్తమై కరంజియ ప్రాంతములో శిక్షణ కేంద్రం నిర్మించుటకు చేసిన ప్రయాస ఫలించునట్లు, సుఖిలఖాలి మరియు బఘువపాల్ వెబ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఉపవాస ప్రార్థన కూడికల్లో ప్రభువు అద్భుత కార్యాలు చేయునట్లు ప్రార్థించండి.

**20. ఒడిషా - కుయి, సంబల్‌పురి ప్రాంతం** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 268

*స్తుతించండి:* ఖెటపాజు ప్రాంతంలో సువార్త ప్రకటించుటకు అవకాశం దొరికెను. నహదిసరు ప్రాంతంలో ఆరుగురు మారుమనస్సు పొంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. ప్రేమ్‌ఝుహరిలో ఆరాధన కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించుటకు మరియు బంధులిలో మందిర నిర్మాణం కొరకు స్థలాన్ని కొనుటక ప్రభువు సహాయం చేసారు. సంబల్‌పురి తెగ ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో సువార్త పరిచర్యను ప్రారంభించుటకై ఫీల్డ్‌సర్వే నిర్వహించగా 150 గ్రామాలను గుర్తించుటకు సహాయం చేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* కడలిపాలి నందు కొనసాగుతున్న బైబిలు పఠన తరగతి సువార్త క్షేత్రముగా మార్చబడునట్లు, పశ్చిమ ఒడిషాలో సువార్త పరిచర్య చేస్తున్న ఐదుగురు సేవకులకు సైకిళ్లు అవసరం, పనస్పాడి క్షేత్రంలో కుయి విశ్వాసుల కొరకై ప్రాముఖ్యంగా నిర్వహించనున్న మేళ వారికి దీవెనకరముగా ఉండునట్లు, లేధర్ క్షేత్రంలోని సేవకునికి వ్యతిరేకంగా ఉన్నవారిని ప్రభువు దర్శించునట్లు ప్రార్థించండి.

**21. ఒడిషా - రాయగడ జిల్లా** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 306

*స్తుతించండి:* మధుసునంధ్‌పూర్ సువార్త క్షేత్రానిక 4 నెళవరులు నూతనంగా చేరెను. పంచపందబొ నందు నిర్వహించిన యౌవ్వనస్తుల కూడికకు 54మంది హాజరై ఆధ్యాత్మికంగా బలపరచబడటమే కాకుండా పరిచర్య అభివృద్ధికి కీలకంగా మారినది. శ్రీరామ్‌పూర్ మరియు మరిగూడ సంఘాల్లో విశ్వాసుల సంఖ్య క్రమంగా విస్తరిస్తున్నది. ఘోనాత్రి క్షేత్రంలో సహోదరి.లక్ష్మిసబర్ కుటుంబం ద్వారా పరిచర్యకు నూతన నెళవరులు దయచేయబడినారు. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* కుప్రిగూడ గ్రామంలో యేసును తమ స్వరక్షకునిగా విశ్వసించిన నలుగురు తమ కుటుంబస్తులకు సువార్తను తెలియజేయునట్లు, నువగావాన్ గ్రామంలో యౌవ్వనస్తులంతా తమ జీవితాలను ప్రభువుకు అప్పగించుకొనునట్లు, సింతల్‌గూడ గ్రామంలో మాదకద్రవ్యానికి బానిసలైన కుటుంబాలు సువార్త ద్వారా సంపూర్ణ విడుదలనొందునట్లు, బొరియిండి మరియు హికిరిబుడ గ్రామ నాయకులు దేవుని వాక్యముచే సంధించబడునట్లు ప్రార్థించండి.

**22. ఛత్తీస్‌గఢ్ - రాయిపూర్ ప్రాంతం** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 30

*స్తుతించండి:* ధమ్‌తారి జిల్లాకు చెందిన 50 గ్రామాలు పరిచర్య నిమిత్తమై నూతనంగా గుర్తించబడెను. సోన్‌పూర్ మరియు టాటబిలాస్‌పూర్ ప్రాంతాల్లో బైబిలు పఠన తరగతులు ప్రారంభించబడినవి. 75 గ్రామాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికల ద్వారా 760 మందికి దేవుని వాక్యాన్ని ప్రకటించే అవకాశం దొరికెను. మారుమనస్సు పొందిన ఆరుగురు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* రాయిపూర్ వెబ్ కేంద్రానికి కంప్యూటర్ మరియు ఒక ద్విచక్ర వాహనం అవసరం, సామాజిక అభివృద్ధి మరియు కుట్టు శిక్షణ తరగతులు ద్వారా అభన్‌పూర్ మరియు మంది ర్‌హసాద్ ప్రాంత ప్రజలకు సహాయం చేయుటకు తీసుకున్న ప్రయాస ఫలించునట్లు, గుల్లు ప్రాంత విశ్వాసులు సువార్త పరిచర్యలో పాల్గొనునట్లు, విశ్వాసులు విస్తరిస్తున్న దుర్గ్ గ్రామంలో మందిర నిర్మాణం కొరకు స్థలం అవసరం ప్రార్థించండి.

**23. ఛత్తీస్‌గఢ్ - చంపా ప్రాంతం** విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 140

*స్తుతించండి:* సహో.జైదన్‌తొపో సువార్త విని సత్యాన్ని తెలుసుకొని త్రాగుడుకు స్వస్థి పలికెను. మారుమనస్సు పొందిన 9 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. గత 5 సం.లుగా దురాత్మ శక్తులతో పీడించబడుతున్న నిరేష్‌భాయ్ కొరకు యేసు నామములో ప్రార్థించగా సంపూర్ణ విడుదల

కలిగెను. ఒకప్పుడు త్రాగుడుకు బానిసై విశ్వాసులకు వ్యతిరేకంగా వ్యవహరించిన సందీప్ ఎక్కసువార్త ద్వారా సత్యాన్ని తెలుసుకొని త్రాగుడుకు స్వస్థిపలికెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* సహో.అజయ్‌టిర్కీ ఒక సంవత్సరం నుండి మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు సంపూర్ణ స్వస్థత కొరకు, లైగూడ మరియు కొట్రిపాని ప్రాంతాల్లో నూతన సంఘాలు ప్రారంభించబడునట్లు, త్రాగుడుకు బానిసగా ఉన్న భోలకుమార్‌ను బట్టి అసమాధానంతో నిండిన కుటుంబం మరియు తన విడుదల కొరకు, సహో.సోమరుతొపో గత 3 సం.లుగా ఉబ్బసం మరియు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.

**24. మధ్య ప్రదేశ్** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 621*

*స్తుతించండి:* సహోదరి.రాధ కుటుంబం సంతానం పొందుకున్న సంధర్భంలో తమ సాక్ష్యాన్ని అనేకులకు ప్రకటిస్తున్నారు. సువార్త విని సత్యాన్ని తెలుసుకున్న సహో.రమేష్ ప్రభువును సేవించుటకు తీర్మానించుకున్నాడు. నూతన విశ్వాసి సహో.సందీప్ సువార్తపని కొరకు తన గృహాన్ని తెరచెను. మారుమనస్సు పొందిన ముగ్గురు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* చవాణి క్షేత్రంలో ఆరాధన సహవాసాన్ని ప్రారంభించుటకు తీసుకున్న ప్రయాస ఫలించునట్లు, సువార్త క్షేత్రంలో సేవకుడు శంకర్ సింఘల్‌కు ఆటంకంగా ఉన్న వారిని ప్రభువు దర్శించునట్లు, బవాధి గ్రామంలో దేవుని వాక్యాన్ని ఆసక్తిగా వినిన సహో.పర్సింగ్ కుటుంబం నూతన పరచబడునట్లు, నూతన విశ్వాసులు కెన్‌హైయా మరియు సునీల్ గార్ల సాక్ష్యాల ద్వారా అనేకులు నీతిమార్గములోనికి నడిపించబడునట్లు ప్రార్థించండి.

**25. గుజరాత్ - అహ్మదాబాద్ ప్రాంతం** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 484*

*స్తుతించండి:* నాయక్ క్షేత్రంలో సేవకుడు దినేష్‌భాయ్ పరిచర్యకు అవసరమైనవాటిని ప్రభువు ముందుగా సమకూర్చెను. సహో.ప్రవీణ్‌భాయ్ మరియు ధర్మిష్ఠ పరిచర్యలో స్వచ్ఛంధంగా సహకరిస్తున్నారు. వంకాధి సువార్త క్షేత్ర పరిచర్యలో సహో.లఖభాయ్ సహకరిస్తున్నాడు. కెదియా ప్రాంతానికి చెందిన సీనియర్ విశ్వాసి నూతన మందిర నిర్మాణం కొరకు తన స్థలాన్ని ప్రతిష్టించాడు. *ప్రార్థించండి:* అరవల్లి జిల్లాలో నూతన సువార్త క్షేత్రాన్ని ఆరంభించుటలో దేవుని కృప కొరకు, సహో.పంకజ్‌పర్గి దురాత్మశక్తులతో పోరాడుతున్నాడు సంపూర్ణ విడుదల కొరకు, విశ్వాసం నుండి దిగజారిపోయిన హమిర్‌భాయ్ మరియు రంజిత్‌భాయ్ మరియు వారి కుటుంబాలు తిరిగి ప్రభువును ఆశ్రయించునట్లు, కడియావ్ క్షేత్రంలో నూతన మందిర నిర్మాణం కొరకు చేస్తున్న ఏర్పాట్లు కొరకు ప్రార్థించండి.

**26. గుజరాత్ - ధాంగ్ జిల్లా** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 38*

*స్తుతించండి:* బిబుపడ క్షేత్రంలో మందిర నిర్మాణం ప్రారంభించుటకు ప్రభువు సహాయం చేసారు. 3 పరిచర్య కేంద్రాల్లో నిర్వహించిన చిన్నారుల కూడికల్లో 79 మంది పాల్గొని దీవించబడ్డారు. సువార్త విని సత్యాన్ని తెలుసుకున్న మగన్‌భాయ్ బరిష్ త్రాగుడుకు సంపూర్ణ స్వస్థి పలికెను. మారుమనస్సు పొందిన 10 మంది తమ నూతన విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* ఉకలపాని గ్రామంలో అక్రమంగా మాదకద్రవ్యాన్ని తయారు చేస్తున్న వారి మారుమనస్సు కొరకు, కద్మాల్ మరియు మహార్ధర్ ప్రాంతాల్లో నూతన మందిరాలు నిర్మాణం కొరకు స్థలం, పత్రాల ప్రక్రియ సకాలంలో పూర్తగునట్లు, ఈ యేడాది ధాంగ్ జిల్లాలో 50 మంది సేవకులతో 250 గ్రామాలను చేరుకోవాలనే దర్శనం నెరవేర్చబడునట్లు, ఫీల్డ్‌సర్వే ద్వారా గుర్తించబడిన 19 గ్రామాలకు నూతన సేవకులు అవసరం ప్రార్థించండి.

**27. మహారాష్ట్ర** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు : 111*

*స్తుతించండి:* నాందెడ్ ప్రాంతానికి చెందిన రూపాలిగైక్వాడ్ మరియు నాగ్‌నాథ్ కుటుంబాలు ప్రభువును సేవించుటకు తీర్మానించుకున్నారు. నూతన మందిరాన్ని పొందుకున్న సులేజరి క్షేత్ర విశ్వాసులు తమ ప్రక్క

గ్రామస్తులకు సువార్త ప్రకటిస్తున్నారు. సువార్త క్షేత్రంలో నిర్వహించిన మూడు దినాలు ఉపవాస కూడికల ద్వారా పరిచర్య క్రమేపి వృద్ధి చెందుతున్నది. భికర్‌మౌసి ప్రాంతంలో నూతన మందిర నిర్మాణానికి అనుమతిని దయచేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* సంతానం కొరకు ఎదురుచూస్తున్న సహోదరి.సురేఖ మరియు దిలీప్ కుటుంబాలు కొరకు, సూర్యవంశి మాదకద్రవ్యాలకు బానిసగా ఉన్నాడు సంపూర్ణ విడుదల కొరకు, మోహనె మరియు ఖడక్ క్షేత్రాల్లో నిర్వహించిన అన్వేషకుల కూడికలకు నూతన నెళవరులు హాజరగునట్లు, హందర్‌గులి మరియు మంకి ప్రాంతాల్లో పరిచర్య ప్రారంభించుటకు ద్వారాలు తెరువబడునట్లు ప్రార్థించండి.

**28. తెలంగాణ** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 633*

*స్తుతించండి:* సహో.విష్ణు-సుమలత కుటుంబం సంతానం పొందుకొని ప్రభువును మహిమ పరుస్తున్నారు. మారుమనస్సు పొందిన 10 మంది తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. చెన్నంపల్లి క్షేత్రంలో చెంచు తెగ ప్రజల మధ్య జరుగుతున్న నూతన మందిరాన్ని బట్టి దేవునికి స్తోత్రములు. వటవర్లపల్లి ప్రాంతంలో కుట్టు తరగతులను ప్రారంభించబడినవి. హల్లెలూయ! *ప్రార్థించండి:* సేవకుడు డి.ఎన్ సామ్యేల్ గారి భార్య జయ క్యాన్సర్‌తో పోరాడుతున్నది సంపూర్ణ స్వస్థత కొరకు, రాయిపోల్ ప్రాంతంలో ఉన్న పరిచర్య వ్యతిరేకతలు యేసు నామములో శాశ్వతంగా తొలగిపోవునట్లు, నల్గొండ మరియు యాదాద్రి జిల్లాలకు చెందిన విశ్వాసులకు 100 తెలుగు బైబిళ్లు అవసరం, నాగర్‌కర్నూల్ జిల్లాలోని లోతట్టు గ్రామాల్లో పరిచర్య చేయుటకు నూతన సేవకులు అవసరం ప్రార్థించండి.

**29. ఆంధ్ర ప్రదేశ్ - అచ్చపువలస కేంద్రము** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 338*

*స్తుతించండి:* పాడిగూడ మరియు నాగమ్మగూడకు చెందిన 14 మంది యౌవ్వనస్తులు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకున్నారు. పాడిస గ్రామంలో నూతన మందిర ప్రతిష్టకు 750 మంది విశ్వాసులు హాజరై ప్రభువును మహిమపరచారు. నూతన మందిరాన్ని పొందుకున్న పూలమానుగూడ విశ్వాసులు సువార్త పట్ల ఆసక్తి కలిగివున్నారు. గుమ్మలక్ష్మీపురం మరియు మహేంద్రపురం వెబ్ కేంద్రాల్లో విశ్వాసుల సంఖ్య మరియు ఆధ్యాత్మిక స్థితి క్రమంగా వృద్ధి చెందుతున్నది. దేవునికి స్తోత్రములు *ప్రార్థించండి:* 14 యేళ్ల చందు మెదడులో ఉన్న కణితి కారణంగా మరణించెను, విడిచివెళ్లిన కుటుంబానికి ప్రభువు ఓదార్పు కలుగునట్లు, సావిత్రి కుటుంబ సాక్ష్యం ద్వారా సెంతరగూడ గ్రామస్తులు యేసును తమ స్వరక్షకునిగా విశ్వసించునట్లు, సహో.ఆదిత్యకుమార్ కుటుంబం సువార్తపై ఆసక్తి కలిగి విశ్వాస సహవాసంలో చేరెను. వెన్నెముకలో ఉన్న సమస్యలను బట్టి సరిగా నడువలేని స్థితిలో ఉన్న సహో.సోమేష్‌కు ప్రభువు సంపూర్ణ స్వస్థతను దయచేయునట్లు ప్రార్థించండి.

**30. ఆంధ్ర ప్రదేశ్ - ఉత్తర జిల్లాలు** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 320*

*స్తుతించండి:* సహోదరి.అలేఖ్య రక్త సంబంధిత సమస్య నుండి సంపూర్ణ స్వస్థతనొంది కోదులగుమ్మడ గ్రామంలో తన సాక్ష్యాన్ని ప్రకటిస్తున్నది. సహో.ప్రతాప్-శిరీష కుటుంబానికి ప్రభువు చక్కని సంతానమిచ్చెను. మలేరియా జ్వరంతో రోగశయ్యపై ఉన్న యమునకు ప్రభువు అద్భుతమైన స్వస్థతనిచ్చెను. సీమలవానివలసలో నిర్వహించిన బహిరంగ సువార్త కూడిక ద్వారా 150 మంది సువార్తను వినుటకు సహాయం చేసిన దేవునికి స్తోత్రములు. *ప్రార్థించండి:* నూతన విశ్వాసి. కళావతికి వ్యతిరేకంగా ఉన్న వారిని ప్రభువు దర్శించునట్లు, పాలెం క్షేత్రంలో మందిర పునరుద్ధరణకు తగిన అనుమతి లభించునట్లు, 31 యేళ్ల మహేష్ ఊపిరితిత్తులు మరియు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నాడు సంపూర్ణ స్వస్థత కొరకు, గరుగుబిల్లి మండలంలోని లోతట్టు గ్రామాల్లో పరిచర్య చేయుటకు నూతన సేవకులు అవసరం ప్రార్థించండి.

**31. కర్ణాటక** *విశ్వాస ఒప్పుకోలునకు సిద్ధముగా ఉన్నవారు: 61*

*స్తుతించండి:* మారుమనస్సు పొందిన ఆరుగురు తమ విశ్వాసాన్ని యేసులో ఒప్పుకొనెను. గోగ్య గ్రామానికి

**చెందిన సోదరి.అనిత దురాత్మశక్తులతో పీడించబడుతున్నప్పుడు యేసు నామములో ప్రార్థించగా విడుదలనొందెను. తడొల్ల గ్రామ పరిచర్యలో సహో.అంబాదాస్ కుటుంబం సమాధాన పాత్రగా ఉన్నారు. మొదటిసారిగా సువార్తను వినిన 170 మందిని బట్టి దేవునికి స్తోత్రములు. ప్రార్థించండి: దొడ్డచెల్లూరులో నిర్వహించిన దెబోరా సహవాస కూడికకు హాజరైన వారికి దీవెనకరముగా ఉండునట్లు, నాయకనహత్తిలో దేవుని వాక్యాన్ని వినిన సహో.సునీల్ కుటుంబ రక్షణ కొరకు, తరచూ అన్వేషకుల కూడికలు నిర్వహిస్తున్న మోగలహల్లి ప్రాంతంలో దేవుని కార్యాలు జరుగునట్లు, నగరంగెరె నందు విత్తిన వాక్యం ద్వారా పరిచర్యకు నూతన నెళవరులను ప్రభువు దయచేయునట్లు ప్రార్థించండి.**

# ఆంధ్రప్రదేశ్ సంఘ పరిచర్యలు

సదాకాలము సజీవుడైయున్న ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మధురమైన నామములో మా ప్రియ పోషకులకు శుభములు.

ఆంధ్రప్రదేశ్‌లో కోయ, కొండరెడ్డి, సవర, జాతాపు, తెలుగు మరియు చెంచు తెగ ప్రజల మధ్య జరుగుతున్న పరిచర్యను బట్టి గత నెలలో 90 మంది నూతనంగా ప్రభువును అంగీకరించి బాప్తీస్మము పొందారు. వీరి ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**చిన్న పిల్లల మధ్య పరిచర్య:** విశ్వవాణి ద్వారా చిన్నపిల్లల మధ్య జరుగుతున్న పరిచర్యను బట్టి దేవునికి స్తోత్రములు. గత నెలలో శ్రీకాకుళం జిల్లా, మన్యం జిల్లా మరియు విజయనగరం జిల్లాలకు చెందిన 136 స్థలాల్లో చిన్నపిల్లల కార్యక్రమాలు నిర్వహించగా 3505 మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు.

**యౌవ్వనస్యుల మధ్య పరిచర్య:** గత నెలలో విజయనగరం, పార్వతీపురం మరియు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన సవర, జాతాపు మరియు తెలుగుకు చెందిన 20 విశ్వవాణి మందిరాల్లో యౌవ్వనస్తుల కూడికలు నిర్వహించగా 215 మందికి పైగా పాల్గొని ప్రభువులో ఆనందించారు. వీరందరు సంపూర్ణ రక్షణలోనికి నడిపించబడునట్లు మరియు యౌవ్వనస్తుల మధ్య పరిచర్యను జరిగిస్తున్న రెవ. ఇశ్రాయేలు మరియు తన భార్య శ్రీమతి సునీత గారి కొరకు ప్రార్థించండి.

**స్త్రీల మధ్య పరిచర్య:** గత జూన్ నెలలో తూర్పు,పశ్చిమ గోదావరి, మన్యం మరియు విజయనగరం జిల్లాలకు చెందిన తెలుగు, కొండరెడ్డి మరియు కోయ తెగలకు చెందిన 6 ప్రాంతాల్లో స్త్రీల సహవాస కూడికలు నిర్వహించగా సుమారు 339 మంది పాల్గొని వినిన వాక్యాన్ని దేవున్ని మహిమపరచారు. ఈ కూడికల్లో శ్రీమతి జాయ్‌సి సెల్వరాజ్ గారు వాక్యపరిచర్య చేసారు వీరితో పాటు స్త్రీల మధ్య పరిచర్యను జరిగిస్తున్న సహోదరీలు రాధ మరియు శాంతి గార్లు పాల్గొన్నారు. దేవునికే మహిమ కలుగును గాక!

మారుమూల గ్రామాల్లో సువార్త ప్రకటించుటకు మీ కుటుంబం తరుపున ప్రతినెల ₹4,000/-లు కానుకను ఇచ్చి ఒక గ్రామాన్ని దత్తు చేసికొనండి. ఇంకా అనేక ప్రాంతాల్లో మందిరాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నది, ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ తల్లిదండ్రులు లేదా మీ ప్రియమైన వారిపేరు మీద ఒక మందిర నిర్మాణానికి సహకరించండి. దేవుడు మిమ్మల్ని మీ కుటుంబాన్ని దీవించును గాక.

**-రెవ.ఇ.సామ్యేల్,** సి.ఇ.ఒ., విశాఖపట్టణం

# కురుఖ్ నేలపై రాలిన గోధుమ గింజ



సహో. ఇమ్మానుయేల్ కుజూర్ కుటుంబము

కొంతమంది గొప్ప వెలుగును పొందుకొని పర్వత పట్టణాల్లో ప్రకాశిస్తారు. ఇవ్వబడిన పనిలో భారము కలిగి రథాలు లాగే గుఱ్ఱాలవలె పని చేస్తారు. ఇలాంటి చురుకైన సేవకులు నిత్య రాజ్యములో ప్రవేశించినపుడు మనస్సుకు ఎంతో బాధ కలుగుతుంది. 'మీ హృదయములను కలవరపడనీయ్యకుడి' అని యేసు ప్రభువువారు చెప్పిన మాటలను బట్టి మాత్రమే ఆదరించబడుతున్నాము. సహో. ఇమ్మానుయేల్ కుజూర్ కురుఖ్ ప్రజలు నివాసముంటున్న జార్ఖండ్‌లోని ఒక మారుమూల పల్లెలో జన్మించి 1990వ సంవత్సరంలో దేవునిచేత బలమైన సాధనముగా వాడబడెను. తన 20 సం.ల యేట వరకు సర్నా విశ్వాసములో చురుకుగా ఉండెను. ఈ యవ్వనస్తుడు విశ్వావాణి సేవకుడు సిల్వనస్ టిర్కి సువార్త ప్రకటించగా కల్వరి ప్రేమకు ఆకర్షితుడై వచ్చెను.

అపొ.పౌలు దమస్కు మార్గములో దేవుని దర్శనం పొందుకున్న అనుభవమే సహో. ఇమ్మానుయేల్ కుజూర్ పొందుకున్నాడు. ఆయన కళ్లు తెరువబడ్డాయి. వివిధ గ్రామాలకు నడిచి వెళ్ళి క్రీస్తు ప్రేమను ప్రకటించాడు. కురుఖ్ ప్రజలను ఆధ్యాత్మిక చైతన్యవంతులుగా మార్చును. లోహర్‌దగ జిల్లాలో సువార్త ప్రకటించుటను బట్టి గ్రామాలు దీవించబడ్డాయి. 1991వ సం.లో ఒక బైబిలు విద్యార్థిగా చేరి మొట్టమొదటి చన్‌హో సువార్త క్షేత్రానికి మిషనెరీగా పంపబడ్డాడు. జార్ఖండ్‌లోని బంధ్యా గ్రామంలో విశ్వవాణి ప్రార్థన మందిరం స్థాపించుటకు కారణమయ్యాడు. ఆత్మల సంపాదనలో సుదీర్ఘ 31 సం.లు సువార్తికునిగాను, వెబ్ మోనిటర్‌గాను మరియు ఫీల్డ్ కో-ఆర్డినేటర్‌గాను పని చేశాడు. చివరిగా జార్ఖండ్ రాష్ట్ర మొత్తానికి పరిచర్య సమన్వయకర్తగా సేవలందించెను. 2022 జూలై నెలలో తన రెండు మూత్రపిండాలు పాడై అనారోగ్యానికి గురి అయ్యాయి. వారానికి రెండు పర్యాయాలు డయాలిసిస్ చేయబడెను. తన అనారోగ్య పరిస్థితిలో కూడా సువార్త క్షేత్రాలను సందర్శించి యవ్వనస్తులను ప్రోత్సహించి కార్యాలయ సిబ్బందిని ఒక తాటిమీద నడుపుతూ సువార్త సేవలందించెను.

తాను53వ యేట ప్రవేశించి భౌతికముగా ఎక్కువ సమయాన్ని సువార్త సేవలో గడపలేక పోయెను. తన అనారోగ్య స్థితిని బట్టి సేవ భారమును బట్టి కన్నీరు కార్చి ఏడుస్తూ ప్రార్థించేవాడు. 2024 జూన్ 22వ తారీఖు సాయంకాలం 7 గంటలకు దేవుని పిలుపునందుకొని నిత్య విశ్రాంతిలో ప్రవేశించెను. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మహిమాన్వితమైన సువార్త జార్ఖండ్‌లోని సువార్త క్షేత్రాల్లో విదజల్లుటను బట్టి అనేక గ్రామాలు రూపాంతరము చెందుటలో సహో.ఇమ్మానుయేల్ కుజూర్ యొక్క పాత్ర ఉన్నది. ఈయన అనేకులను నీతి మార్గములో నడిపించెను. మన నీతిమంతుడైన దేవుడు తనకు తప్పనిసరిగా నీతి కిరీటాన్ని బహుకరిస్తాడు. తను విడిచివెళ్లిన తన భార్య శ్రీమతి అమర్మణి కుజూర్, కుమార్తె అమర్లత కుజూర్ (21సం.లు), రెండవ కుమార్తె ప్రశన్నత కుజూర్ (18 సం.లు) గార్ల ఆదరణ కొరకు మరియు తండ్రి విడిచివెళ్ళిన పరలోకపు తండ్రి అడుగు జాడల్లో, తండ్రి చేసిన సేవలో సాక్షులుగా జీవించునట్లు ప్రార్థించండి. –విశ్వవాణి కుటుంబం

## మహిమ ప్రవేశం



కర్నూలు పట్టణములోని పంచలింగాల ఎ.బి.ఎమ్ సంఘ సభ్యులు మరియు పనోన్నతి విభాగంలో పరిచర్య చేస్తున్న సహో.జె.మనోహర్ తండ్రి శ్రీ.జె.దావీదు గారు తేది 13.07.2024న ప్రభువునందు నిద్రించినారు. వీరి భార్య మరియు ముగ్గురు కుమారుల ఆదరణ కొరకు ప్రార్థించండి.

– సహో.ఎన్. జయకుమార్, ఏరియా కోఆర్డినేటర్, కర్నూలు, సెల్. 9000897235

విశ్వవాణి

# 17

## సువార్త క్షేత్ర సాక్ష్యాలు

# మందిర భవనాలు



LAXMINAGAR, A.P. - 12.06.24



BADLA KAMI, TRIPURA - 18.06.24



RADHANAGAR KAMI, TRIPURA - 19.06.24



PANDRASINGI, A.P. - 19.06.24




DWARKAI KAMI, TRIPURA - 20.06.24



GURUCHARAN KAMI, TRIPURA - 21.06.24



PULLAMANUGUDA, A.P. 22.06.24



PODDISA, A.P. - 23.06.24



PEDHARAVYAM, A.P. - 28.06.24

RNI REGD. NO. RN. 45018/89 | POSTAL REGD. NO. HQ/SD/172/2024-2026 - TELUGU | DATE OF PUBLICATION 24.07.2024
LICENSED TO POST WITHOUT PREPAYMENT - PMG/TS/HQR/SC-02/WPP/2024-2026
Return Requested: VISHWAVANI SAMARPAN
1-10-28/247, Anandapuram,
ECIL Post, Hyderabad-500062.

మొదటితరం విశ్వాసులు ఉత్తరప్రదేశ్ నుండి ఆంధ్రప్రదేశ్ వరకు 17 నూతన మందిరాలలో ఆరాధిస్తున్నారు.
యేసు కొరకు ప్రకాశిస్తు సాక్ష్యులుగా ఉన్నారు. హల్లెలూయా!



KATAGATALA, ODISHA - 29.06.24


SRICHANDANPUR, ODISHA - 06.07.24



BODDAGONDI, A.P. - 30.06.24



GANUA, WEST BENGAL - 07.07.24



SIDAGAM VALASA, A.P. - 30.06.24


SINGADA, ODISHA - 07.07.24



SINGABAHALI, ODISHA - 06.07.24



CHAURATHIA, UTTAR PRADESH - 08.07.24

VISHWA VANI SAMARPAN – TELUGU LANGUAGE
Printed and Published by P. Selvaraj on behalf of VISHWA VANI, a registered society (Regn. No.17871 of 1987) and printed at CAXTON Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, HYD-04. and published at 1-10-28/247, Anandapuram, ECIL Post, HYD-62. **POSTING DATE: 27.07.2024**. EDITOR: P. SELVARAJ